


(ఆఱంకముల నాటకము.)

మద్దూరి శ్రీరామమూర్తికవి

విరచితము.

ప్రకాశకులు

కొండపల్లి వీరవెంకయ్య

సత్యనారాయణబుక్ డిపో,

ఇన్నీసుపేట, రాజమండ్రి.

ప్రథమముద్రణ 2000 ప్రతులు.

కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1933.

 [వెల 1—0—0


పూర్వకవుల పద్యకావ్యములు—మూలము

మనుచరిత్ర అల్లసాని పెద్దన్న రు.	0-12	హరిశ్చంద్రోపాఖ్యానం శంకరకవి.	0-12
వసుచరిత్ర	1- 0	రసికజనమనోభిరామం	0-12
మొల్లరామాయణం	0- 8	శృంగారనైషధం	1- 0
శృంగారశాకుంతలం	0-14	భక్తచింతామణి (వ. కు.)	0- 5
భర్తృహరిసుభాషితం టీక.	0-12	సంధ్యావందనం టీక.	0- 2
ముకుందమాల టీక.	0- 2	శ్రీరామకర్ణామృతం టీక.	0-12
శ్రీకృష్ణకర్ణామృతం టీక.	0-12	విజయవిలాసం	0- 8
శశిరేఖాపరిణయం	1- 0	బమ్మెరపోతన రత్నములు	1- 0
వేమనరత్నములు	0-12	రాజశేఖరవిలాసము	0-12
పారిజాతాపహరణం	0-12	భగవద్గీత శ్లోకతాత్పర్యము	1- 0
మంత్రపుష్పం	0- 1		

వైద్యగ్రంథములు.

ఆయుర్వేదవైద్యామృతం	0-12	సహదేవపశువైద్యం	0- 6
విషవైద్యము తేలు జెర్రి కుందలగు కాట్లకు చికిత్స	0- 8	సుఖరోగచికిత్సలు	0- 8
మగ్పత్ పాకావళి	0- 6	అశ్వలక్షణసారం	0-12
రసప్రదీపిక	0-12	చికిత్సారత్నము	1- 0
గోపాలచిట్కాలు	0- 8	పద్యవైద్యజీవనము లోలింబరాజీయం	0- 8
నాడీపరిజ్ఞానం	0- 8	వైరాగిచిట్కాలు	0- 8
మిలటరీపాకశాస్త్రం(మాంసం పులావు వగైరా)	1- 0	నలభీమపాకశాస్త్రం (కూరలు పచ్చళ్లు వగైరా)	1- 0
శతలేహ్యపాకావళి	0- 8	గృహవైద్యచికిత్సారత్నం 1వభా॥	0-12
బాలగ్రహచికిత్సలు	0- 6	డిటో 2 వ భా.	0-12
వైద్యరహస్యచింతామణి 1వభా.	0-12	అనుపానమంజరి	0- 8
డిటో 2 వ భా.	0-12	ధన్వంతరీ విజయం	0-12
నేత్రదర్పణం కంటివైద్యం	0- 8	ధన్వంతరీయోగరత్నాకరం	0- 8

కొండపల్లి వీరవెంకయ్య, శ్రీసత్యనారాయణ బుక్కుడిపో, రాజమండ్రి.



(ఆఱంకముల నాటకము)

మద్దూరి శ్రీరామమూర్తికవి

విరచితము.

ప్రకాశకులు:

కొండపల్లి వీరవెంకయ్య,

సత్యనారాయణ బుక్ డిపో,

ఇన్నీసుపేట, రాజమండ్రి.

ప్రథమముద్రణము 2000 ప్రతులు.

కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1933.

[వెల 1—0—0

కాపీరైటు

—:o:—

—

పీఠిక.

నానేర్చినకొలంది ఈనాటకమును వ్రాసి పాఠకలోకమునకర్పించితిని. ఇందుపాత్రోచితముగ గ్రామ్యము ప్రయోగింపబడినది. ప్రదర్శింపదలచువారలకు వలయుసౌకర్యము లిందెక్కువగాగలవు. నాటకమంతయును, యెనమండుగురు నటులతో 3 గంటలలో ప్రదర్శింపవచ్చును. సందర్భానుసారముగ పాడుటకనువైనపాట లనుబంధమున నీయబడెను.

కాకినాడ,
8—8—1933.

గ్రంథకర్త.
మద్దూరి శ్రీరామమూర్తికవి.

ఈ నాటకమునందువచ్చు పాత్రలు.



పురుషులు.

రంగనాధరావు—ఒక జమీందారు.

శర్మ—రంగనాధరావుగారి పెంపుడుతండ్రి.

సుందరము—రంగనాధరావు హితుడు.

రంగడు—తాగుబోతు.

సాహేబు—సులోచనవిటుడు.

సత్తెయ్య—రంగనాధరావు సేవకుడు.

ఇంకను సందర్భానుసారముగా మఱికొందఱువత్తురు.

స్త్రీలు.


సుశీల—రంగనాధరావు భార్య.

సులోచన—వేశ్య.

మంగి—సులోచన దాసి.

వెంకి—రంగని భార్య.





ప్రథమాంకము.

పురవీధి.

[రంగడు తూలుచు ప్రవేశించుచు.]

రంగ—ఎవ్వరూ తాగుబోతులాగున్నావన్నారు? కంటికి ఆపడితే తాగుబోతని చేసి కలికమ్మోరుగాని యిపుడు పెడుతారా! (తూలును) వొకడికిరుక్కు తాగినా కణేరావ్, కాలుగడిలిపి చెప్తమ్మొకొట్టు. అంతేగాని సోలకుతాగి కడివెనుకక్కేస్తేముందా యేవుంటుంది! యెదకెంకము రెండేయించేటప్పటికల్లా కళ్ళుతేలేసి బాబో వాకొట్టిన్నారు. నానో, అయిదేసేను. మరోమాటు నాలుగేసేను. రంగుకాపడ్డంలేదు. ఇంకోనాలుగేసేస్తే కవిలాసం కాపడదన్నమాటే, రంగా! పాయినారంగా పోయించేవాడుంటేనా! యిరవైద్రాములు లిసికేస్తాను. సందేగంలేదు. (నవుచబోయి) ఇంటికెలడాన్కి కాళ్ళు గదలడం లేదు. మరోమాడేసేగాని ముందుకెళ్ళనట్టున్నాయి, ఆనంజకొంకుకు వెబ్బసేగాని వాయ్యనన్నారు. సవ్వా నాకేనా కొంపట్టు అని సూత్తూంటే తప్పుకొన్నా పోతోంది. (రొంటిని ఉన్నడబ్బుతీసి) పావులావుంది ఒకట్టోస్తుంది. వంచుకోనో,

గుప్పెడు సీకు లేవా లేకపోతే గుమ్మగావుండకు. ఇంటికెత్తే తూ వెంకిదగ్గ రేవన్నాలాగొచ్చును. (తూలుచు నడచుచుండగా తెర లేచును.)

[ప్రవేశము వెంకి బియ్యమును బాగుచేయుచు.]

రంగ—(పూర్తిగ త్రాగిపెర్కను. తూలుచు) ఎంకీ! ఎంకీ! మాట్లాడితే యినపడ్డంనేదూ?

వెంకి—(తనలో) తాగొచ్చేదుకామోసు, మాటలొరసనూత్తే అలా కావడతాది.

రంగ—(తూలుచు) పలకవేం నీజిమ్మడా!

వెంకి—(భయపడుచు) మళ్లీ తాగొచ్చేవా!

రంగ—ఆ- టాగితే టప్పేం- టప్పంటే టన్నేగా బాగ్గా!

వెంకి—తాతాప్రా! తన్ను సూస్తారి. ఈసారిపంతులుగారితో చెప తానుండు.

రంగ—(తన్ని) ని దక్కుంటే సెప్పుకో. బయమేంటి.

వెంకి—(ఏడ్చుచు,) ఆరి నీజిమ్మడా నీపొగరణిచేత్తానుండు, (వెళ్ళిపోబోవును.)

రంగ—ఎక్కడికో పరివాణం- ఆగు. రవంతుండు (జుట్టుపట్టి లాగొచ్చి,) రూపాయిత్తావా! యింకోటికావాలా!

వెంకి—నీకు తాగడానికి రూపాయివ్వాలా! నాకేల గొత్తాది. తన్నేవంటే దవడూడకొట్టిస్తా.

రంగ—దవడూడకొట్టిస్తావా! కొడతావా! సూడు (నవ్వి) యిలాగే నా కొట్టడం (కొట్టును.)

వెంకి—(ఏడ్చుచు,) ఓరన్నయో. యీడు సంపేత్తున్నాడ్రో! నానోయ్నన్ - రారా! యీడిజిమ్మడా కొట్టుచున్నాడ్రో! రండిరా!

[ప్రవేశము-నలుగురుబంధువులు.]

రంగ— ఈ మొదవనాగమ్మలంతా వొచ్చేరూ! ఇక వాధంలేదు. (పెళ్ళాంమెళ్ళో కాసు తెంపుకుని వాళ్ళమీదకి వెంకిని తోసి వేసి,) ఇంక కొట్టకెళ్లెత్తాను.

(పరుగిడును.)

వెంకి— అయ్యోబాబో! మెళ్లోకాసు తెంపుకున్నాడా దేవుడా! యెల్లండిరా! యెల్లండి. అది కాంతా యెలగొడతాండు కామోసురా! భగవంతుండా!

1 బంధువు— మాత్తా సంపదండిరా! పోలీసోళ్ళకిసెపితే అల్లే అన్నీ బాక్కుంటోత్తారు.

(నిష్క్రమింతురు)

వెంకి— (ఏడ్చుచు) యీసిజిమ్మడా! వచ్చి నామెళ్ళోవుండేటి యీడికల్లుకుట్టయి కామోసు - నాగిరిహాచారం- యీపాలి పంతులుగారికి సెప్పి యీడికని పట్టిస్తాను

(నిష్క్రమించును)

తెర వ్రాలును

ద్వితీయరంగము.

రంగనాథరావు కచేరీచావడిలోనున్న యొకపాత్రియనుగొని కూరుచుండి కాగితములను వరామకొనుచుండగా తెరలేచును.

రంగ— (సగర్వకముగా తలయెత్తి) ఆహా! దినదినమునకు ప్రపంచమునగల్గు మార్పులు గమనించిన చిత్రముగా నున్నదే.

చ. అనుదిన మెక్కుపూరుషుడ, వార్ధకముల్ శ్రమజెందు పొట్టకై
ధనముగడింప, సంకటను, దారిద్ర్యమునొందన వాదమూను యిం

టను గలవారలేద్వనక । టాఁచిన నట్టుల కలుసీళ్ళకై
ధనమువ్యయించు వేరొకఁడు । ధారుణి వింతగ మారె నక్కటా!

నిరంతరతపోనుష్ఠానపరులగు సన్మౌనిశేఖరులకును, యజనయాజనాధ్యయనాధ్యాపకదానప్రతిగ్రహంబులను షట్కర్మనిరతులైన బ్రాహ్మణులకును జగతీప్రియపరిపాలనాదక్షులగు వీరాధివీరక్షత్రియులకును, బుట్టినిల్లనందగు నీ భారతావని యొంతలో నెంతపంతగా మారిపోయినది! సదాచారము సన్నగిల్లినది, భక్తిపటాపంచలైనది, ఎన్ననేల యెన్నియవగుణంబులుండవలయునో యన్నిగుణంబులును నేటికలికాలపుప్రజలయందు గానవగుచున్నవి. దినదినమునకును దుర్మార్గము లతిశయించుచున్నవి. జనులెట్టియకార్యాచరణమునకును వెనుదీయుట లేదు. నేఁడీయుగమందున—

సీ. చిన్నపెద్దలభేద । మున్నకసతతంబు
పరులదూషింప పా । ల్పడెడువారు
తమకులాచారముల్ । దప్పి చరించుచు
నాచార్యులను దూల । నాడువారు
పుట్టి మున్గినయట్లు । పోకకో పూఁకకో
కూటసాక్ష్యంబీయ । గొనెడువారు
అధికారపుం గర్వ । మావహించుటచేత
కనులున్నలాభంబు । గనని వారు
పరులకల్మికిని నసూయ । పడెడువారు
బట్టకును పొట్టకును మోము । వాచి పిల్ల
లేడ్వ కల్లుకై ధనము వ్య । యించువారు
ప్రబలియున్నారు పెక్కులీ । వసుధలోన.

ఇత్యాది కలిమాహాత్మ్యమని వేరుగ తలంప వలనుపడదుగదా! ఎక్కడచూచినను హత్యలు, పోరాటములు, తలంచుకొనిన గుండె

ప్రబద్ధలగుచున్నది. దేశమంతయు నిట్లధోగతిపాలగుచున్నను సంఘసంస్కారులెవ్వరును దేశసంస్కారణమునకు సరియైన మార్గములను కనిపెట్టజాలరైరి......ఆ...సంస్కారులు మాత్రమేమి చేయగలరు. వారిమాటలను మాత్రము వినువారెవ్వరు. వినినను యాచరించువారెవ్వరు. పైగా హిడామసల నాక్షేపించువాడని రోషమున తిట్టి కొట్టి సాగనంపుదురు. కావుననే దేశమిట్లధోగతిపాలగుచున్నది. పాడిపంటలు తరుగుచున్నవి. ఐశ్వర్యమధోగతికేగుచున్నది- నానాటదౌర్బల్యము జనించుచున్నది- దురాచారము లధికమగుచున్నవి- దుర్వ్యసనములు మేరమీరుచున్నవి. వేలెడంతవానికి బారెడంతచుట్ట - లేచి తెమువానికైనను "బెడ్ కాఫీ"(Bed Coffee) ఇంక కామమదమేమి వయసుముదిరినతోడనే యభ్యాసములు ముదురును బాల్యము వదలకుండగనే బ్రాందీ!... ఇప్పటికాలములో పిన్నపెద్దల భేదము లేదుగదా! వర్ణవిచక్షణ మున్నే నశించినదిగదా! అగ్రవర్ణమున జనించితిమే హీనకులజులతోబాటు మద్యపానమొనర్ప దగునా యను నాలోచనయైన వారికి లేకుండెనో గదా! చుక్క మరి గొంతుక కాల్చు నా బ్రాందిలో యేమిసుఖమున్నదని యిట్లు దేవులాడుదురో యీలోకులు!

గీ. రౌక్యమును నాపుతన్నకు । నూపికేయు
కుత్తుకను కాల్చు నాయువు । గొంచెపరచు
పరువు వోగొట్టు చిత్తశ్రీ । భ్రమ మొసంగు
నట్టి మద్యంబు విడువలే । మనగవలయు.

పంచమహాపాతకములలో నొక్కటిగా పేరుకొన్న నీమద్యము నగ్రవర్ణజులుగూడ సంకోచములేక సేవించుట చూడ నాకాశ్చర్యము జనించుచున్నది. కావుననే నీచులుకూడ నగ్రవర్ణులపైగల భక్తియుక్తులను త్యజించిరి.

(తెరలో కలకలము)

అదే వీధిలో నేదో గందరగోళము జరుగుచున్నది. ఇంక నీ వేసవియం దిట్టిపే గల్గుట యొకవింతగాదు. ఎవ్వడో యొకడు తెగత్రాగి తాండవించుచుండును. వాని వెనుక పదిమంది జేరి వానిమతి మరింత చెరుపుదురు.

(మరల పెద్ద కలకలము)

ఇదేమో వింతగానున్నది. నేను పొరబడియుండను గదా!

(లేచి కిటికీచెంత కరిగి చూచివచ్చి.)

(కుర్చీసమీపమున నిలువబడి) నేననుకొనినట్లే యైనది. ఎవ్వడో చెడ త్రావి గంతులువైచుచుండ రక్షకభటులు వానిబట్టి బాధించి లాగుకొనిపోవుచుండిరి. (నవ్వి) వానిసౌఖ్యము గనినంతనే నవ్వువచ్చుచున్నది. త్రాగియుండ నలుపురిచే మోయబడుట వానికిసౌఖ్యముగా నున్నదేమో! ఇప్పటికైన వానికైపు దిగదయ్యెను. జుట్టుముడిపీడ- యెముకలు గుంజయగుచుండ- పిడిగ్రుద్దులు వెన్నునబడ- గుండె దడదడలాడ - నడుగుల్తడబడ- శరీరమల్లాడ- పోలీసులీడ్వ- దేహముకగిలిబీటలువార- నీడ్చుకొనిపోబడుచున్నను వానికి మెలకువ గలుగదాయెనే! ఇదంతయును మద్యముయొక్క ప్రభావముగదా! మద్యమా! నిన్ను సేవించినవారికిట్టి కైలాసమునే యొసంగుచుందువుగదా!

[ప్రవేశము. తొందరతో సత్తెయ్యయను సేవకుడు]

సత్తె—బాబుగారండీ! మనదాసియొక్క మొగుడురంగడు దానిమొల్లో కాసట్టికొల్లి తాగేసి వూళ్లోతిరుగుతూంటే పోలీసోళ్లు లాక్కెళ్తూన్నారండి- అదొచ్చి అఘోరిత్తా తమతో మనయిసెయ్యా మందుండి.

రంగ—ఇప్పుడు పోలీసులు తీసికొనిపోయినవాడు రంగడా !

సత్తె—సిత్తంబాబు రంగడేనండి.

రంగ—త్రాగుబోతులవిషయమున మాడలాడను. వానికట్టి శిక్షగా వలెను. లేనియెడల నింకనుహాస్యమిూరిపోవును.

సత్తె—ఇదివరకు సాలామార్లిలా అవిందండి !

రంగ—ఆలాగా ! అయినయెడల వానిని పనిలోనుండియే తొలగింప వలయును.

సత్తె—అయ్యో బాబో ! ఇంకాదు బతకడమెల్లాగుండీ !

రంగ—ఎలాగో బ్రతుకును. ఇంక్రి ప్రశ్నలు చాలించి శర్మగారి నిచ్చటి కొకమారుపంపుము. పొమ్ము.

(సత్తెయ్య నిష్క్రమించును)

రంగ—దురభ్యాసములకు మొదటతావీయరాదు.

గీ. మొదటకాసింతయవకాశ । మొదవినంత
నత్తిపై కెక్కి పీడించి । నేలగొట్టు
నట్టిదగువిశూచివలెన । భ్యాసములును
మనుజుని తుదికనుగొనక । మరలిపోవు.

అందునను యీమద్యపానపిశాచము మసిమైననుగూడ మనుజుని విడు వదనుట సిద్ధాంతము. ఇంతటిదురభ్యాసమీయిలాతలంబున నుండబో దు. శర్మగారింకనురాలేదు. ఈసత్తెయ్య వారితో నేను పిలచుచుంటి నని వచించెనో లేదో.

[ప్రవేశము-శర్మ]

రంగ—శర్మగారూ ! రండి ! కూర్చుండుడు. మీమాటయే తలచు కొనుచుంటిని. చూచితిరా ! రంగనిదుస్థితి.

శర్మ—చూచియుంటిని. భార్యమెడలోనికాసును త్రెంచి త్రాగుటకై గొనిపోయియుండెనట.

రంగ — ఇట్టివానినింక కొలువులో నుండనీయరాదు. ఏమందురు?

శర్మ — సామ్యంతో దొంగదొరికి నప్పుడేమనగలము. కాని యొకమా టు మందలించిచూచినచో—

రంగ — శర్మగారూ! ఆశీర్వచనములకు సంతానము, అప్లికేషను ల (Applications) కు ద్యోగము, మందలింపులకు మనసు తిరుగుటయు జరుగుకాలము గతించినది. తమరు పెద్దలగుటచే యింకను పూర్వపుపద్ధతులను విడువకుండిరి.

శర్మ — అయిన తమచిత్తము.

రంగ — ఆమాటయటుంచుడు. నేడు వానిభార్యకొఱకొని మాత్ర మును తెంచినాడు. రేపింకొకచో మాత్ర మమ్మివేయుడా! నక్క యొకచో సంగీతముపాడి మఱియొకచో ఫీజువేయునా?

శర్మ — అవును అట్టివానిని కొలువులో నుండనీయరాదనుట ఎఱుం గుదును. కాని వానిబీదతనమో?

రంగ — త్రాగుటకు బీదతనము లేదా! ఇంక వానిని పనిలోనికి రానీ యకుండు. ఇంకమిమ్ము పిలువబంపిన పని యేమన నివే మీరు పంపిన కాగితములన్నియు జూచి జవాబులు వ్రాసియుంటిని. తీసి కొనుడు. 5 గంటలుకావచ్చినది గదా ఇంచుక సేవకుబోయి తిరిగివచ్చెదను.

శర్మ — మంచిది.

రంగ — (నిష్క్రమించును)

శర్మ — ఆహా! ఎంతటిబుద్ధిమంతుడు. బృహస్పతినిమించిన ధీశాలి. సుగుణంబుల ప్రోవు. ఇట్టిగుణగరిష్ఠుని సేవించుటచే జన్మతరించి పదనవచ్చును.

సీ. కందోయికినివిందు। గావించు భువనమో
హనమగు నట్టి రూ। పాతిశయము

కవిపండితులగూడ । కౌతుకాబ్ధిని దేల్చ
దగినట్టి మంచివి । ద్యానిరూఢి
తినగట్టు కొనలేని । దీనులనెల్ల సం
తసమున బోషించువా । త్సల్యగరిమ
ఒకనికల్మిని జూచి । యుప్పొంగి సంతోష
పడునట్టిదైన స్వ । భావ మొకటి
నాకెమయిన దూరాలోచ । నము నోర్పు
కార్యసాధనము దలి । కౌశలంబు
ఇతఁడె తగువాడనుచు నా । శ్రయించినట్లు
దోచు సీతని నానాము । చూచుకతన.

ఇట్టి గుణాఢ్యుని లోకమునందు మఱియెచ్చటను గానము. తండ్రిగడించిన ద్రవ్యమును, యౌవనమదంబున తృణప్రాయంబుగ, భోగలాలసులై క్రిందుమీఁదు తెలియక వ్యయమొనరించి నష్టపతితులైన వారెందఱు లేరు. అట్టివారివలెగాక సదాచారుఁడై జనకుని మురిపించునంతటివాఁడై యతులితైశ్వర్యసంపన్నుఁడై శుక్లపక్ష శశాంకుని చందమున దినదిన ప్రవర్ధమానుఁడగు సీతని గాంచినంత నేయపరిమితానందము గలుగుచుండును ఐశ్వర్యమునకు దోడు వినయము, విద్యానైపుణ్యముగల్గి పరోపకారియను పేర్వడసియున్నాడు. ఇట్టి నిగర్వచూడామణి లోకమున నరలజనించుననుట సందియముగ దోచుచున్నది. ఇట్టి గుణరత్నాకరుండగుటనే లక్ష్మి యీతని నాశ్రయించియున్నది. (బల్లపరీక్షించి కాగితములను దీసికొని చూచి) ఆహా! కాగితములన్నిటినికూడ స్వయముగా దిలకించి యన్నిటికిని సముత్తరముల లిఖించియుండె నియ్యది పరికింప నేఁడు మధ్యాహ్న మొక్కగంటయైనను విశ్రాంతి దీసికొనినట్లు కాన్పింపదు. ఎంతటి యోర్పుతో పనిచేసియుండెను. (ఒక కాగితము నేరిదీసి చదివి) ఆహా! ఎంతటి మహోదారుఁడు తానుకుటుంబీకుడన

నియు అప్పుమొత్తమును వడ్డీతో దీర్చజాలకున్నాననియు వేడుకొనుచు వ్రాసిన యీవిప్రునియొద్దనుండి వడ్డీ లేకుండ, నాతనికప్పుదీర్చుటకు రెండువత్సరములు గడువిచ్చెను. మంచిదా బ్రాహ్మణుఁ డెక్కువగా సంతసించును. లేవే యాతనికీ కాగితమందజేసెదను.

(నిష్క్రమించును)

తెఱవ్రాలును.

తృతీయరంగము.

ప్రవేశము—రంగడు.

రంగ—హాయి హాఁయ్! రమ్ముసుక్క తగిత్తేగాని కస్సుగానుండదు. రెండేసుచ్చుకొని పోలీసోళ్లు దిగేసి లేచిపోయేరు. ఇంకేం. రాజ్యం అంతా మనదేత్తా. వెళ్లుముండ. మొంకీపోలీసోళ్లంటోసేత్తా రనుకుందిగామోసు. యెల్లముండ, కూంతతాగిసూడే, గుమ్మెత్తిపోతావంటే మొక్కలాగిందికాదు. గుక్కెడుగుటకేస్తే మళ్ళీ వొదుల్తా! (తూలుచు) పోనీ, నేనే తాగేత్తాను. (సీసా దీసి త్రాగుచు) ఏఁసువాసన మొగిలిపువ్వులాగుంది. గుమగుమలాడ్తా, లోడ్డులోడనోట్లో కమ్మింది, గబగబ సర్గం మెక్కేసినట్లుంటాది. (తూలుచు) ఆ! ఏంటిదీ! భూవంతా గిరగిరాతిరుగుతాదేటి. (తూలుచు)అచ్చె ప్రపంచంతిరుగతాది కదుల్తాది. మనం మనవేం. మనమజా యేటనుకొన్నా వేంటి కడుపుకట్టినంత ఊదేసినానంటే ఖలాసావ్ కదలం. ఏదీ సన్నికల్లుంచికదలమను! ఎవడొస్తాడో మగాడొస్తాడో ఆడదొస్తాదో మీతిమీదమీనమున్న ఆడదైతే కదపాలి (నవ్వుచు) రంగా! మొరిదవా! ఆడోళ్ళకిమీసాలుండాయిరా!(మరలత్రాగుచు) మాసురకైనసరుకు. ఒక్కసుక్కతగిత్తేసాలు సొర్గం కావడతా

ది (సీసాను పూర్తిగా త్రాగి) ఆ. అయిపోతాది. ఇంకెందుకు. (పారవైచి) ఇంకో బుడ్డి తగిత్తే నారంగడు పూలరంగడౌతాడు. (సొమ్ముదీసి లెక్కపెట్టుచు) రెండురూపాయిలు మూడుఅణాలు. ఇంకో రెండురూపాయిలుండాలి ఖుల్లీ యెంకిముండనే మాపెయ్యాలి. ఈమాటడ్డవొచ్చినోళ్ళని పుల్చులో కెమ్ము లేకుండా డక్కలిరగబొడుత్తాను

(నిష్క్రమించును.)

ప్రథమాంకము సంపూర్ణము.



మధుసేవ

ద్వితీయాంకము.

రంగనాథరావుగారి కచ్చేరీచావడి.

(శర్మగారు కూర్చుండి కాగితములు చూచుకొనుచుండగా తెరయెత్తబడును.)

శర్మ—వేసవికాలమగుటచే సేవనిజేయుటకును మనస్కరింపకున్నది. (గడియారమువంక జూచి) అయిదుగంటలైనను యెండతగ్గలేదు. ఇంకను యిట్లే మరినాలుగైదు దినము లెండగాచిన ననేకములగు ప్రాణులు మరణించుటయె నిక్కువము. (పని ముగించి కుర్చీనుండి లేచి) ఇప్పటికిట్లు కాగితములన్నిటిని బంపుటయైనది. ఇంక నేదరుదెంచినజాబులను బాబుగారివద్దకు గొనిపోయెదను. సత్తెయ్యా! బాబుగా రేమిచేయుచున్నారు.

(తెరలో)

అయ్యా! ఇప్పుడే కొత్తగుర్రముపై షికారు వెడలియుండిరి ఆహా! అట్లైనయెడల వారువచ్చువరకును వేచియుండవలయును. బాబుగారికి నేడాకొత్తగుర్రముపై మనసుగల్గియుండనోపును. కాని యాగుఱ్ఱ మించుక బెదురుస్వభావము గలదని వింటిని. ఇంకను గొన్నిదినములవఱకు దానిని క్రమశిక్షలో నుంచిన పిమ్మట బాబుగా రుపయోగించవచ్చునని గుర్రపువాడు చెప్పియుండెను.

[ప్రవేశము తొందరతో సత్తెయ్య.]

సత్తె—బాబుగారండో! కొంప మునిగిపోయిందండో!

శర్మ—అదేమిరా!

సత్తె—బాబుగారు గుఱ్ఱంమీదించి పడ్డారటండీ! మనసాకరుగానుండే రంగడు బాబుగారిని లేవదీసి ఆసుపత్రికి కొంపించేడటండి.

శర్మ—అన్నన్నా! అనుకొన్నట్లైనది. పాడుగుఱ్ఱము బెదరినదికాబోలును. రమ్ము పోయి వారిని చూచివత్తము.

(ఇది విష్కంభము.)

ద్వితీయరంగము.

ఒకవీధి

[ప్రవేశము:— రంగడు.]

రం—ఈ పాడుముండావూళ్లో కల్లునీళ్ళకే డబ్బుదొరక్కుండావుంది. రోజత్తమానం పనిసేసినా కడుపునిండా తాకపోతే బద్దకందీర దానికేనా తాగొద్దూ! తాక్కూడదంటారు తాక్కపోతే ఒళ్లునొప్పెలాతీస్తుంది. పనిసెయ్యాలి బాగాతాగాలి. తాగితే కాని పనిసెయ్యలేం. పనిసేత్తే తాగాలి. ఇంకెలాచావడం. ఇంకీవూరునుంచి లెండామెత్తేద్దాం. రంగం మోర్మెనల్లిపోతే బాగా తాగొచ్చు చిత్తంవొచ్చినంత సారా! యీవూటకాసిన్ని కల్లునీళ్లేనా దొరక్కపోవడంచేత దిమ్మెత్తిపోయింది. స్నేహితుడవడేనా కావడ్డాఅని సూత్తుండాను కాని అబ్బో! మనగ్గరుంటే లాగేవాళ్లే మనకిచ్చేనాకొడుకొక్కడు లేడు. ఆ అవుగోసత్తిగాడులాగుందలా పోతువ్నాడు. ఓరే సత్తిగా! ఇలారా! రావేంరా! సత్తిగా.

[ప్రవేశము:—సత్తెయ్య]

రంగ:—ఎక్కడికేంటిరా పోతున్నావు.

సత్తె—బాబుగార్కి మందుకొరకు డాక్టరుగారింటికి.

రం—నింపాదిగుందా!

సత్తె—ఆ. ఇంకా కొంచెం తలపోటుందంట. నువ్వు లేవదీసేవని బాబుగార్కి తెలిసింది. తన పేనంరక్షించినందుకు నిన్ను పాలామెచ్చుకున్నారు.

రం—నేనుకాదేస్. నాసేతులోవున్న రమ్మునుకా బాబూ రాజాపేణం నిలబెట్టింది.

సత్తె—ఏంటి బాబుగారిచే త్రాగించితివా!

రం—లేకపోతే వారంగాయుంటూ అప్పుడే డింకీకొట్టేవాడు.

సత్తె—ఓమాటు బాబుగారి క్కావును. నిన్నుమరిసిపోరు.

రం—పన్నోంచి తీసేసినప్పట్నించీ నాకన్నంలేదు. అందుకేవంటారో.

సత్తె—ఏవంటారేంటి పీకపిసికి సంపేరుగదా? నానుపోతాను మందు కేలయింది.

రంగ—ఎల్లుండి నానూబాబుగారిదగ్గర కల్తాను (తనలో) బాబేవనాయిత్తే రంగమెల్లిపోతాను.

(ఇరువురు నిష్క్రమింతురు)

రంగనాధరావుగారి కచేరిగది.

[రంగనాధరావు బల్లయెదుట కూర్చుండియుండును. బల్లపైనొక బ్రాందీసీసాయు గ్లాసును యుండును.]

రంగ—(గ్లాసులో మద్యమును పోయుచు) కట్టా!!

ఉ. పుట్టితి మచ్చలేని యతి । పూతచరిత్రుల యింట్లలోన నిం
కెట్టిలో విద్యనేర్చితి నొకించుక బ్రాహ్మణవర్ణధర్మమే

కట్టడదప్ప లేదు, తొలి నాము చేసిన పాపమే యిం నే
డిట్టుల మద్యపానమున నీ తలయొగ్గితి నేమిసేయుదున్.

ఎన్ని విధముల నీదురభ్యాసమును విడువదలంచినను విడువజాలకుంటిని. వంతగించి యొకపూట మానితినా? వేయిగ్రొడ్డండ్లతో మోదినట్లు తలపోటు ప్రారంభమగును. అదే తలపోటు ప్రారంభమైనది. ఇక నయ్యది ద్రావకతప్పదు (త్రాగుచు) కట్టా! ఈపాడు మద్యపానమే యభ్యాసము కావలెనా? ఇట్లాల యాలోచించుచు నీ సీసా నిచ్చటనే యుంచితినా యెవ్వరైన జూచెదరు. ఎవ్వరో యననేల శర్మగారే చూతురు వారే చూచిన కోపమునుగునుగదా! త్వరితముగా ద్రావి (సీసాను భద్రపరచి మరల కుర్చీపై గూర్చుండి జేబునుండి తమలపాకులను దీసి నములుచు) సారాకంపు నడంచుటకు దీనినిగూడ నభ్యాసపరుపవలసివచ్చినది. ఏమిసేయుదును. వైద్యుడింతకంటె పరమావధము లేదని వచించెను. ఎప్పుడు శర్మగారనుమెంచెదరో యెప్పుడీసంగతి గనిపెట్టుదురోయను భయమ్మంతకంత కెక్కుడగుచున్నది.

[ప్రవేశము—శర్మగారు కొన్ని కాగితములతో.]

రంగ—(తనలో) అదే శర్మగారు. మెలకువతో ప్రవర్తింపవలయును. (లేచి బల్లపై సీసాయున్నదేమో యని తడవి మరల కూరుచుండి.) రండు.

శర్మ—(తనలో) ఇదేమి వింతగానున్నదే! ఏదో వాసన వేయుచున్నది. (రంగనాథరావును సమీపించి) ఈతని సమీపించుకొలది నీవాసన యెక్కువయగుచున్నది (ప్రకాశముగ) బాబుగారూ ఈకాగితముల నిప్పుడు కోర్టునకు పంపవలసియున్నది చేవ్రాళ్లు చేయుడు.

రంగ—(కాగితముల నందుకొని) మీరు చేసియ్యలేకపోయినారా (సంతకముల జేయుచుండగా కలములోని సిరా అయిపోవును. అది యెఱుంగకుండ సంతకములు చేయును.)

శర్మ—(తనలో) మరియొకవింత. కలమున సిరా లేకుండుటగూడ గాన్పించకున్నదా! (ప్రకాశముగ) బాబుగారూ! కలమున సిరా లేదు. సిరాబుడ్డిలో ముంచుడు.

రం—(తడబడి సిరాలో కలమునుముంచి సంతకములు చేయును.)

శర్మ—(తనలో) ఇతనియం దేదో మార్పుకలిగియుండవచ్చును. కని పెట్టక యూరక తొందరపడరాదు. (ప్రకాశము) సెలవు. ఇక్కడ దుర్వాసన హెచ్చుగానున్న దేమి.

(శర్మ నిష్క్రమించును.)

రంగ—అహా! ఈదినమున దొరకిపోతిని. అపులించిన ప్రేవులులెక్క డునంతటిమేథావి శర్మ. ఎన్నిదినము లీరహస్యవ్యాపారము సాగగలదు దొంగతనమును లంజతనమును యొకనాడుగా కున్న నింకొకనాడైన బయలుపడక మానవందురు. ఈమద్య పానముగూడ వానిలో జేరినదే. (ఇంచుకాలోచించి) శర్మగారి కంటబడకుండ నుండుట కొక్కటే సాధన మగపడుచున్నది. గృహమునందు మద్యమును సేవించుటమాని రహస్యముగ నెచ్చటనో ద్రావి మైక మించుక తగ్గినపిమ్మటనే గృహమున కరుదెంచుచుండవలయును. అదియే యుత్తమమైన మార్గము వలె గాన్పించుచున్నది. కాని అప్పుడుమాత్ర మితరులకు దెలి యకుండునా? ఇతరులకు దెలిసిననేమి శర్మగారికి తెలియకున్న జాలును. అట్లే చేయుదును. నేడి మైకమున నిదురవచ్చుచున్నది. లోనికేగి యించుక నిద్రించెదను.

(నిష్క్రమించును.)

[ప్రవేశము—శర్మ.]

శర్మ—ఇంతలో బాబుగా రెక్కడికేగియుండిరి. (బల్లను సమీపించి ఇదేమి యీబల్లమీదనుండు గుడ్డపై నీమరక లెట్లువచ్చినవి.

ఏదో యొకపీనా యిద్దానిపై పెట్టబడియుండును. నాయభిప్రాయమే నిక్కువమా! నిక్కమైనను కాకున్నను ప్రవర్తనమున మాత్రము కొన్నిమార్పులు గాన్పించుచున్నవి.

సీ. తెలవారినవాడి / దినదినంబునుగూడ
  నొంటిగా నొకచోట / నుండగోరు
త్వరితముగా దీర్చ / వలసినపనులైన
  నొనరింపకుండు నా / కొక్కొక్కనాడు
యెట్టివారలకేని / నిట్టి దర్శనమిచ్చు
  నైజంబునేను గా / నంగనాడు
రూకలుపనునైన / చేకొని యెకనెక
  విహారంబు నొంటిగా / వెడలుచుండు
గీ. కలుకులందున తబ్బిబ్బు / పడుచుండు
  యోచనలు కొక్కకొంచెము సే / రొకటిపలుకు
  ఆగిపని చేసనుంగున / నెన్నరాని
  నవమార్పులుకొన్ని గా / న్పించుచుండె.

ఇట్టి విపరీతప్రవర్తనము గలుగుటకు కారణమే బోధపట్టకున్నది. (చిత్తుకాగితముల బుట్టను వెదకి యందలి యొక కాగితమును దీసి) ఇదె నేమి. ఇందువలననే ప్రవర్తనమున మార్పుగల్గినది. నాయనుమానమే నిజమైనది. కానినాకు బ్రాందిసీసాలపై నుండు కాగితమిచ్చుటకెట్లు వచ్చియుండును! మనుసేవ పనాయముంచైన నెంతటివాడను చెడక మానడుగదా! ఓహో చాత్రా! నేటికి మా ప్రభువుపైగల వాత్సల్యము దప్పినదా !

చ. దినదినమును శుభావహముగ / మిక్కిలి యభివృద్ధిని గాంచు కాపురం
  బును దిగకించి యూహుం స / మూలముగాగ సతంపు కేయున

స్వప్నమున నాహాసేసి యుంటి ! మద్యరసంబు నొసంగి చింతగా
కనుగొనుచుంటివో కాంతవ ! కంజవిలోచన యాత్రికావనా ?

గట్టిగ మందలించితినైన సీతని నీ దురభ్యాసములనుండి మరలింపవలయును. లేకున్న నొకటివెంబడి నొకటిగా దురభ్యాసములన్నియు గూడ సీతని నాశ్రయింపవచ్చును. అందులకై తగిన ప్రయత్నము లాచరింపవలయును—ఏమి చేయుటకును దోచకున్నది. బహిరంగముగ వదిగిన మొదల—అవును నాకభ్యాసము వదువవలెననునేమో! అనుగకమొ వారింప యత్నించుచుంటిని—వ్యాకులతజెందియున్న మనంబునాలోచించినను లాభము లేదు. నేడిక గృహమునకేగి సావధానమనస్కుడనై యాలోచింతునుగాక—

(నిష్క్రమించును)

రంగనాధరావుగారి ప్రత్యేకమందిరము.

[బల్లపై రెండుమూడు రకముల బ్రాందిసీసాలును రెండుగ్లాసులును
కొన్ని బిస్కట్లును తదితరములగు పరికరములును ఉం
డును, బల్లకడనున్న యొకకుర్చీపై సుం
దరము కూర్చుండియుం
డగా తెర లేచును]

సుంద—ఆహా! నేటికి నాకోర్కె బయలుపడినది. లేకుంటే యీమహారాజస్నేహ మయాచితముగ లభించునా? సామాన్యస్నేహము గూడగాదు. ప్రాణస్నేహము. ఒక్కగడియవచ్చుట కాలస్యమైన నేకారుమీదనో యింటికి రాకమానడు; ఇంక నీసుందరము తిరుగ నొకనారి త్రిలోకసుందరుడై వెలుగగలడు. కాని, ఈతనికి హైపపందులుగూడ నొకించుక జూపిన ధన్యుడనే యగుదును. కానిమ్ము. నేడట్టైన యత్నించెదను. అదే యాతడరుదెంచుచున్నాడు.

[ప్రవేశము-రంగనాథరావు]

రంగ—సుందరం వచ్చితివా! నేడు కొంచెమాలస్యముగా లేవవలసి వచ్చినది.

సుంద—నేడెక్కువ పొద్దెక్కినదనుకొంటిరా? లేదు లేదు. ఏడుగంటల కెక్కువ కాలేదు.

రంగ—నీవు వచ్చి ఎంతసేపయినది. నాకొరకు వేచియుంటివా! కానిమ్ము.

సుంద—(నవ్వుచు) ఒంటిగ కూర్చుండి కానిచ్చుట గిట్టదు. సొసైటీ లేక పోతే షోకు లేదు, రండు.

రంగ—(కూర్చుండి) అప్పుడే అన్నియు సిద్ధముచేసితివే?

సుంద—"ఆలస్యం అమృతంవిషం" అన్నారు. కాబట్టి అంతా రెడీ (Ready) గావుంచేను (ఒకసీసావిప్పి రెండుగ్లాసులలోబోసి యొకటి రంగనాథమున కందించి యొకటి తానుద్రావును.)

సుంద—మిస్టర్ రంగనాథం, రాత్రి నిద్దురపట్టలేదా యేమి! ఆలస్యముగా లేవవలసివచ్చినదన్నావు.

రంగ—సుందరం! ఆవిషయం తరువాత చెప్పెదను. కాని, ఎట్లైన నీవు దురభ్యాసమునుండి ముక్తి బడయుమార్గమొక్కటి యాలోచించుము.

సుంద—అదేమి? నేడిలా ప్రారంభించేవు; శర్మగారి శస్త్రాఘాతము తగిలిందా యేమిటి

రంగ—అట్టే లేదుగాని. ఇయ్యది దురభ్యాసములలో మొదటిది. ఇద్దానివలన కలుగని యనర్థము లీయిలాతలంబున లేవుగదా!

సుంద—ఏమో నే నామాటనంగీకరింపజాలను. స్వర్గీయమైన యానందమునొసగుటలో దీనికిగల సామర్థ్య మిక దేనికిని లేదనవచ్చును. చిత్తస్వాస్థ్యమొసంగుటకిది పెట్టినదిపేరు ఆయానమదం

చుటకిది పరమౌషధము. గాఢసుషుప్తి గల్గించుటలో నస మానమైనది. ఇంతయేల తొల్లి దేవతలుకూడ సుర సేవిం వించువారలే. కావుననే మద్యము "సుర" యనునామమేర్ప డినదని శబ్దశాస్త్రజ్ఞు లనుచుందురు. మరియొక్క విశేషము. దేవతలెంతపవిత్రులైనవారలో మద్యమును అంతపవిత్రమైన దనియే సుడీయును యన్వర్థనామ మొసంగబడెను.

రంగ—నీయుపన్యాస మాలించిన నింక నెవ్వఁడును మధుసేవ దూష్య మని వాదింపఁడు.

సుంద—మాటవరుసకు చెప్పుచున్నాను. ఇప్పుడు మన దేశమున త్రాగనివాడెవ్వడో జెప్పుము ఉపనయనములలో త్రాగుదురు, వివాహములలో త్రాగుదురు, వైదికములో త్రాగుదురు, శుభము న త్రాగుదురు, అశుభమున త్రాగుదురు, త్రాగక మంగలి పనిచేయ లేడు, త్రాగక కుమ్మరి కుండలొనర్ప లేడు, వంట బ్రాహ్మణుడు త్రాగక వండలేడు, వస్త్రసహాయ త్రాగక వహించలేడు, పురోహి తుడు త్రాగక పీఠమెక్క లేడు, లోకమునందేమి విశేషమి అధి కులేమి అల్పులేమి త్రాగకుండ నేపనియు చేయుట లేదు.

రంగ—(నవ్వుచు) అసహాయవాదులీవాక్యములాలించిన వాదలి పసు గిడుట సిద్ధము.

సుంద—నీపరిహాసమున కేమి లే. (మరలగ్లాసులనునింపి) ఇదిగో మరల నీచుక్క దిగలించి మధుసేవవలని లాభము లెఱింగించెదను. (ఒకటి రంగనాథరావునకొసంగి రెండవదితాను త్రాగి) చెప్పె మందునా! భీరుడు మద్యదేవతనారాధించిన వీరుడగును. మధుదేవతనారాధించు బలహీనుడు బలాధికుడగును. రోగి నిరోగియగును. చెప్పలేకున్న లక్షు చెప్పవచ్చును. వేయే ల బ్రాంది లేక సాధింపగల్గు కార్యమే లేదనవచ్చును. ఇంతవ

రకేల, మూడుదినముల ముచ్చటయగు మ్యూనిసిపల్ కౌన్సిలర్ కావలయునంటే అర్ధరాత్రియింటినుండి పోలింగుస్టేషనుదాకా కాళ్ళతో సారా ప్రయాణము చెయ్యాలి! మొన్నటిపేపరుచూడలేదూ! ఓట్లకు పోలింగుస్టేషనుకు దొర్లుతూవచ్చి ఒకనికిబదులింకొకనికి ఓటిచ్చిన సంగతి!

రంగ—ఇంతగా దీనిని పొగడుచుంటివేమి?

సుంద—యథార్థమును వెల్లడించుట స్తుతించుటకాదు. ఇంక నా సంగతి వినుము.

సీ. బ్రాందివిస్కీనపు లాభ మొకనిసంతవే
డెందమానందంబు నొందుచుండు
కార్యము తొలగించి గ్లాసునబోయుచో
నుసుగక నోటను నూరటలూరు
గ్లాసులో మద్యంబు పైకొనఁ బోసిన వా
సనములఘుమఘుమ వా తెరతవహించు
ఒకటి వెంబడిగని కొన్నిటి గ్రోలుచో
చిత్తంబు పరవశ మ్యత్తమగుచు
మనసునకు తృప్తిదీరగా మధురసంబు
గ్రోలినంతమాత్రమున చే కూరునట్టి
సంతసమునకు సరిరావు స్వర్గమందు
గలుగు సౌఖ్యములనుచు నే దలతు నెపుడు.

మరల గ్లాసులనునింపి రంగనాథరావునకందించి తానొకటి త్రావి తృప్తిదీరక నింకొకగ్లాసు మరలద్రాగును.

రంగ—సుందరం! చూచితివా అప్పుడే నాకు తలతిరుగుట ప్రారంభమైనది. నీకుమాత్రము మత్తులేదా?

సుంద—అందే ప్రావీణ్యమున్నది.

చ. మధురస మొంతగ్రోలిన । మాటల తబ్బిబు జెంది వెర్రిగా
వదరక వచ్చిబూతులను । వల్మరు పిట్టగబోక చిత్రముగ్
జెదరగనీక గ్రుంగక కృ । శింపక తూలగబోక నిల్చి న
మ్మదమున నెప్పుడుండుట యె । పూరుషలక్షణ మండ్రు మిత్రమా.

దానికేమికాని నీవేదో చెప్పెదనంటివే.

రంగ—అసాధ్యునివలెనున్నావు. ఎన్నివిధముల మరపింపజూచినను మరువకున్నావే.

సుంద—అట్లనా! పోనిమ్ము. చెప్పవద్దు. మనసులోననే యుంచుకొనుము.

రంగ—ఆ. ఏమున్నది. రాత్రి పెండ్లియూరేగింపు నిద్దురబట్టనిచ్చినది కాదు.

సుంద—(తనలో) పక్షివలలో దగుల్కొనుచున్నది. (ప్రకాశముగా) కాదు. కొంచెము వామమున్నావు. కర్ణపిశాచి జెప్పుచున్నది.

రంగ—నీవద్ద దాపరికమెందులకు. అందున్న మేళములోనున్న యొక కన్యకంఠస్వరము నన్నాకర్షించినది. నిక్కముగా నామెకంఠము కోకిలల మరపించుచున్నది.

సుంద—తెలిసినది. సులోచన యామె పేరు. ఆమెగానమున నసమానురాలు. చక్కని కంఠము. కాని తమకు సంగీతముపై నభిమానమున్నదని చెప్పితిరి కారే. లేకున్న నామెనిక్కడికే రప్పించియుందును.

రంగ—చాలుచాలు. అట్టిపనిమాత్ర మెన్నడును చేయకుము. ఎక్కుడగా సంగీతమునం దభిరుచి లేదు. అయినను—

సుంద—తమ కిష్టములేనిపని యొనరింతునా? ఆమెసంగీతమును విని యుంటిరిగదా! నాపల్కులు యథార్థములని యొప్పుకొందురుగదా!

రంగ—గానమున నననూతురాలు. ఎంతసేపువిన్నను యీమెగాన మింకనువినవలయుననియే యున్నది.

సుంద—అయిన నొక్కసారి మనమేగి వీనులకల్మి సార్థకముగావించు కొందము.

రంగ—ఎప్పుడు ?

సుంద—ఎప్పుడోనా! నేటిసాయంకాలమే యచ్చటికేగుదము.

రంగ—ముందుగ నామెకు తెలియబరచిన మేలుగదా.

సుంద—(గ్లాసులునింపి యందించి) అందులకు నన్ను విడువుము. ఇదే యీగ్లాసును ద్రాగి యందుకు దగినయేర్పాట్లు చేయుదును.

ఇరువురును త్రాగుచుండగ తెరవ్రాలును.

ద్వితీయాంకము సంపూర్ణము.



మధుసేవ

తృతీయాంకము.

సులోచనామందిరము.

(సుందర మొకకుర్చిపై కూరుచుండియుండగా సమీపమున సులోచన నిలువబడియుండగా తెర లేచును.)

సులో—"ఊరకరారు మహాత్ములు" విశేషముండవలయును.

సుంద—ప్రారంభించితివా! గుమ్మములో నడుగుబెట్టితినో లేదో! అప్పుడే మాటలగొట్టుట కుపక్రమించితివి

సులో—ఎంతమాట సెలవిచ్చితిరి. ఇప్పటికిగదా మాపై కటాక్షము కల్గినదని, అయ్యది నా భాగ్యమని తలంచు నేను తమకు రాక రాకవచ్చిన తమ్ము ఇంతలో వెడలిపోనిత్తునా!

సుంద—ఏమిచేయుమందువు. నీమాపు పై నాటుచున్నది. మాబోంట్ల కందుబాటులో లేమగదా!

సులో—ఎంతమాట! ఇంతకును మిమ్మననవలసినది లేదు. రత్నము తమ్ము తనబాహుపంజరమున బంధించియుంచినది.

సుంద—అయినవి. ఆరోజులు గతించినవి.

సులో—ఎందులకు

సుంద—అదొక భారతమంతగాథ.

సులో—(తనలో) నే నీతని సంగతి నెఱుంగననిగాబోలును. (ప్రకాశముగ) పోనిండు అప్పుడైన నొక్కపరి రాగలిగితిరా!

సుంద—ఆలోటు దీర్చుటకేగదా వచ్చితిని. ఇదిగో చూడూ నాకు మొదటినుండియు నీపై మనసున్నదని యెఱుఁగుదువుగదా !

సులో—ఆఁ. యెఱుఁగుదును ఆమాత్రపు తెలివితేటలున్నయెడల నేనును సాటివారివలెనే యుందును

సుంద—ఇపుడు నీకువచ్చిన లోటేమి.

సులో—తమ యనుగ్రహమున లోటు గలుగకున్న నంతటిదాననే యగుదును.

సుంద—ఆఁ ఏమంటివి. నాయనుగ్రహమునకు లోటులేకున్న చాలు నంటివా! ఏదీ! మరల నీ వరాలనోట నొక్కమాటనుము

(అని చేయి గ్రహించి ముద్దిడుకొని విడచును)

సులో—(తనలో) ఈతఁడేదో విషయమును మాటలాడవలెనని వచ్చి యుండనోపును ఈతని కీసుమంత శ్లాఘించిన లాభముం డునని తోచుచున్నది జమీందారు రంగనాథరావుగారితో నీత నికి స్నేహముగలదని వినికి. కానిమ్ము ప్రయత్నించి చూచెదను.

సుంద—ఇప్పుడొక చక్కని యుద్దేశ్యముతో వచ్చెను త్వరలో వెడల వలయును.

సులో—నే నీవరకె చెప్పితిని. వచ్చుట మీలోనున్నది. కాని పంపుట మా చేతనున్నది.

సుంద—(నవ్వుచు) ఆలాగునవా !

సులో—రాక మరేమనుకొంటిరి. రాకరాక వచ్చితిరి. పట్టుమని యొక గంటయైన గూర్చుండలేదు. అప్పుడే వెడలెదననుచుంటిరి తగునా ?

సుంద—ఇంతటినుండి సదా యిచ్చట నుండుటకేగదా నాప్రయ త్నము. నీవు నిలబడియే యుంటివి. ఇంకను యెంతసేపు నిలువ బెట్టుదునని సంకోచించుచున్నాను.

సులో—అదా! మీయనుమానము.

(సమీపించి కుర్చీచేతిపై విలాసముగా గూరుచుండును. సుందర మామెను ముద్దుగొనును.)

సుంద—ఇప్పుడు నామనస్సు సంతుష్టినొందినది.

సులో—ఇంతమాత్రమున నేనా ?

సుంద—అల్పసంతోషినిగదా! జమీందారు రంగనాధరావుగారి నెఱుంగుదువుగదా! వారికిని నాకును బ్రాణస్నేహము. వారిని సాయంకాలమిచ్చటికి దీసికొనివచ్చెదను. ఆయనను చేపట్టితివా! పైసంగతి నీకే తెలియును.

సులో—మీరుండగా నింకొకరా!

సుంద—పెట్టిదానా! ఆయనచాటున నేను. నాసంగతి యెఱుగవు గనుకనా ?

సులో—ఇదియొకటా!

సుంద—సంకోచమెందులకు— సరేయనుము.

సులో—మీమాట త్రోసివేయుదునా ?

సుంద—బేష్ (ముద్దిడి) ఇప్పుడు నేను వెడలెదను. అన్నట్లు చెప్ప మరచితిని. రెండు బ్రాందిబుడ్లు దెప్పించుము. ఇదుగో నోటు.

సులో—పైపసందులుగూడ.

సుంద—ఆయన యింతవఱకు రాలేదు. నాసంగతి నీవెఱుంగుదువు గదా! వెళ్ళివచ్చెదను. ఏదీ! ఒక్కముద్దు.

(ముద్దునిడుకొని నిష్క్రమించును)

సులో—ఇప్పటి కితని యభిప్రాయ మవగతమైనది. రంగనాధుని నా వలపువలలో దగుల్కొన జేసితినేని యింక నాకెట్టికొదువయు నుండబోదు. చేపట్టిన నిట్టివానినె చేపట్టవలయును. అట్టిభాగ్య

వంతుఁడు, మన్మథాకారుఁడు, విద్యాధికుఁడు సామాన్యముగా లభించునే.

ఉ. సాయపువాడు రూపవిభవంబులు గల్గిన వన్నెకాడు వి
ద్యాయుతుడైనవాడు యశమార్జన చేసినవాడు ప్రేమతో
బాయక నిల్చువాఁడు బహు భంగులసౌఖ్యము నిచ్చువాడును
శ్రీయుతుడుక లభించుట విశేషముగాదొకొ రోజెలందికిక.

ఈ లక్షణ సమన్వితుఁడగు రంగరాధరావుగారిని నావంక కాకర్షించుకొనిన జన్మమంతయును సుఖముగ గడుపవచ్చును. కాని యీసామాన్యదుస్తులతో నాకర్షింపజాలనని తోచుచున్నది. కట్టుకొన నొకమంచి చీరయైన లేకుండ తమ్ముడన్నియును నాకనమొనర్చి యింటనుండి వెడలిపోయినాడు. తెచ్చి పెట్టుకొనవలసినయందమంతయు చీరతోడనే యున్నది. ఏమిచేయుదును. దాసివాని నెక్కడికైన పంపి యొకచీర దెప్పించెదను.

[ప్రవేశము—తొందరతో నొకదాసి.]

సులో—ఏమే అంతతొందరగా వచ్చుచుంటివి?

దాసి—సాయేబుగా రొచ్చేరు.

సులో—మొన్న బావయ్యగారు రైకెలగుడ్డ కొన్నారేం ఆకొట్టుదిగా దుండే సాయెబుగారు.

సుంద—(తనలో) బట్టలవర్తకుఁడా! రానిమ్ము. ఏదేమైన చేసిన నొక క్రొత్తచీర నేదెప్పింతును. (ప్రకాశముగ) దీసికొనిరమ్ము.

[దాసి నిష్క్రమించి మరల సాయెబుతో ప్రవేశించును.]

సులో—నబాబుగారూ! సలాం సలాం!

సాయె—సానివాళ్ళు మాకీసలాంసిప్తే సానివాళ్ళ మేంసలాం సిస్తాం.

సులో—(దాసితో)నీవని జూచుకొనుచుండుము. పిలిచినప్పుడు రమ్ము. నవాబుగారూ! దయచేయుడు యీకుర్చీపై గూరుచుండుడు.

పాయే—(కూర్చుండును.)

సుంద—నేటికి దయగల్గినది కావలయును దారిదప్పి యిల్లువచ్చి
నారు.

పాయే—నిన్న నాచ్ మే నిన్ను చూసి యుంటాము. అప్పట్నుంచి గుండె
గుభుల్ గుభుల్ మంటే నీకి దర్శనంసేసి ఒక్కమాటసెప్పి మెళ్లి
పోవాలా వచ్చినామ్.

సులో—(తనలో) నరకకీటకములను నాకర్షించుట కీమేళములు దివ్య
జ్యోతి సన్నిభములుగదా! (ప్రకాశముగ) మీరు ప్రత్యేక
ముగా నిచ్చటికి రావలెనా? కాకిచే కబురంపిన రెక్కలుగట్టు
కొనివచ్చి వాలియుండనా?

పాయే—హా! హా!! (నవ్వుచు) వచ్చినా రాకపోయ్నా బహుమాట యి
సిరియేనావ్! నీమాటచూస్తే, ముద్దుకొరకుపించాల్సి తోస్తుం
దీజే (అని ముద్దుపెట్టుకొనును)

సులో—(తనలో) రవంతపోను చేసి నాధ్యాయము పాడుచేసినది.
(సవరించి చలాలున నొడిలోకూర్చుండి ప్రకాశముగ)
నవాబుగారూ! యీసాంగత్యము నిలుకడగానుండునట్లు మా
త్రిమనుగ్రహింపుడు.

పాయే—హాయి! హాయి! హాకేవాల్లా!!! సంతోసంలో మాపానం
వాడుపక్క యేసి బైఠాయించేసులాగవుంది. ప్యారీ! నీకి యిడిసి
పెడితే మాపేణంవాడు క్షణంవోరుస్తాడూ లేదూ. నీకిదయా
వుంటే మాపేణం వాడునీపాదాల్మీదనచ్చిపోకాడు కానియిడిసి
పెడతాడూ!

సులో—మాటమాత్రిమంటి రదియేచాలును.

పాయే—నవాబుక్కమాట సెప్పేది వక్టి చేసేది వక్టినహి. ఇద్గోచూడు
నీకిమంచి నజర్ దెచ్చి స్నేహాం సేస్కోవలాఅనీ;

సులో—ఏమి తెచ్చితివి (జేబునచేయిపెట్టి నోట్లకట్టను దీసి,) నవాబులు కొంచెముచూపుచూడరు.

సాయె—కొంచెంసూపుసూస్తే మాకీ నామోషీయేస్తాది. రహీము నాహెబుకంచెన్కీ అంటే ప్రపంచంఅంతా దంగుపోవాల.

సులో—నవాబుగారూ! కట్టుకొన నొక్కచీరనైన దెచ్చితిరికారే!

సాయె—తేవాలా అన్కున్నాం కాని నీకి యిష్టంతెల్సి తర్వాత సంకలా అని తెచ్చింది లేదు.

సు—ఒక గులాబీరంగు సిల్కుచీరయు, చీనాతెల్లసిల్కు చీరయు పంపించుము.

సాయె—రెండుకాకపోతే నాల్గుతెస్తాను.

సులో—మీరుతెచ్చుటందులకు మాదాసిని పంపించెదను.

(క్రిందకుదిగి దాసినిపిలుచును.)

[ప్రవేశము దాసి]

సులో—మంగీ! నవాబుగారితో వెళ్ళి వారిచ్చుచీరలను దెచ్చిపెట్టుము.

సాయె—ఇప్డు సీరపంపి సాయంకాలం దర్శనం చెయ్యడాన్కి వస్తాం సెలవు యిప్పించవాలా!

సులో—(సమీపించి, విలాసముగా నతనిచేతిని ముద్దిడి) రాత్రికి తప్పక రావలయును.

సాయె—రాకపోతే అక్కడ నిల్వడాన్కి శక్యంఅవుతాదీ!

(సాయెబు దాసి నిష్క్రమింతురు.)

సులో—ఇప్పటికీ తురకతగులాటము వదలినది. నేడీ నవాబుదెంచుట శుభసూచకమని తోచుచున్నది.

ఉ. కట్టగపుట్ట మొక్కటియు । గానగరాదని చింతనొందు ని
ప్పట్టున చీరలిచ్చెను న । వాబుదెంచి యుకారణంబ, నే

డిట్టి శుభంబుగల్గుట గ । డించిన నేనలరావుగారి చే
పట్టెదనంచు దెల్పెడి శు । భంబగు సూచక మంచుదోఁచెగా.

ఇంక నేనిఁక యెదురుసన్నాహంబునకు వలయు సన్నాహములొనరించి సిద్ధముగా నుండెద.

(నిష్క్రమించును.)

తెరవ్రాలును.

ద్వితీయరంగము

సులోచన మందిరము.

(ఒకసోఫాపై రంగనాథరావను సుందరమును గూర్చుండియుందురు చెంతనొక మేజాబల్లపై ఫలహారములు తమలపాకులు మున్నగునవి యుంచబడిన కళ్ళెరములుండును)

సుంద—నానుడివిన పల్కులు యథార్థములు.

ఉ. కాముని వింట్లు కన్బొమలు । కంజదళంబులు నేలు నేత్రియుల్
సోముని గేరు నెమ్మొగము । సోయగమొందిన దేవవేశ్య లీ
భామినికీఁ సమంబనుచు । బల్కుట తప్పగు వెక్కు లేల నీ
భూమిని నీమెకీడయిన । ముద్దియ లెచ్చట లేరు నమ్ముమా!

సౌందర్యపుటిక్క, శృంగారహాస్యముల కెల్ల పుట్టినిల్లు. నీవుగూడ నీమెను నిన్నటిదినంబున జూచియుంటివిగదా! వేరుగ నేనేలవచింపవలయును.

రంగ—ఆమెచక్కనిదని యే చెప్పవచ్చును.

సుంద—అంతమాత్రమే, అంతకెక్కుడగా వచింపవీలు లేదే. ఆహా!

ఉ. ఆకనుదోయి యాదమును । యాలలితాంగిసలాసవైఖరుల్
[illegible]

శోభకపతింగనుంగొనిన । మోదరసాబ్ధి మునింగినీవ యీ
లోకములోని సాధులు ను । లోచనఁబోలరటంచు వల్కవే.

ఒక్కమారెప్పుడో మేళమునఁజూచియుండుటచే నట్లుదలంచితివి గాని పరిశీలనతో దిలకించిన నాపల్కులు యథార్థములని వచింపగలవు.

రంగ — కావచ్చును. కాని యామెయింకను జాలము చేయుచున్నదేమి.

సుంద — లేదు! యీమాట ముగియకుండగనే వచ్చుచున్నది.

[ప్రవేశము, సులోచన]

రంగ — (చూచి విస్మయముతో తనలో) ఆహా! ఈమె నిక్కముగా నీహావలయమున కరుదెంచిన జగన్మోహినియా యనునట్లు గాన్పించుచున్నది.

చ. కనుఁగొనినంతమాత్రమునఁ । గల్గెఁ బ్రమోదము దేవవేశ్యలన్
కనుఁగొనినట్లు నిక్కడను । గాంచినయట్టి మెఱుఁగుదీగెలన్
కనుఁగొనినట్లు నద్దెనలఁ । గాంతులనింపువనర్ఘరత్నముల్
కనుఁగొనినట్లు బాపురె జ । గంబునధన్యతఁ గంటి నేటికిన్.

సుంద — సులోచనా! ఆలోచించుచు నట్లు నిలువబడితివేమి?

సులో — ఎన్నడునరాని మహాత్ములు నాయదృష్టవశమున నిట్లరుదెంచియుండ వారికిదగినటు సత్కరింపజాలనైతినిగదా యని తలపోయుచుంటిని.

సుంద — (అప) మిత్రమా! నాపల్కులు యథార్థములని యిప్పుడైన నొప్పుకొందువా?

రంగ — (నవ్వి) నిక్కముగా నీమె కాంతారత్నమే యగును.

సుంద — సులోచనా! గుణగ్రహణపారీణులును, సరసులనగు రంగనాధరావుగారల గనుఁగొనుమెమ్మ.

రంగ — (తనలో) ఈమెను దిలకించినంతనె డెందమూరక తొందర జెందుచుండెను.

ఉ. ఆలలితాంగి పోయగను । కింతగనుంగొనినంత నామపై
ప్రాలెను మానసంబు, సుమ । బాణశరంబుల చేతగుండియల్
వ్రీలగనయ్యె, నీనులకు । విందుగ బల్కినయంతడెందమా
వేల లతాంగి నేలవని । యెంతయు తొందర జేయుచుండెగా!

సులో—శ్రీమంతులుగారేదో యాలోచించుచున్నారు.

రంగ—ఆలోచించుటకేమున్నది. నీయట్టిసుందరాంగులు లోకమునందు కలుగుటరుదనియే తలంచుచుంటిని.

సుంద—లోకమున నీమెకు సాటియగువారు లేరనియే తలంపవలయును. సులోచనా! శ్రీమంతులుగారినెల్లు సంతోషపెట్టెదవో.

సులో—ఇపుడమరలవచ్చెద. (నిష్క్రమించి బ్రాందిసీసాలను తక్కుంగలపరికరములను గొనివచ్చును)

రంగ—సుందరం! ఇదేమోయ్ మరలసిక్కడెందములకు, ఇంటివద్దమనము కాసిచ్చుకొనియే వచ్చితిమిగదా?

సుంద—ఆమె తనకోమలకరములసందించుచుండగా త్రావితిమా? అందలిమాధుర్యమునుగూడ చవిచూడవలదా?

సులో—(రెండు సోడాబుడ్లనుకొట్టి గ్లాసులలోబోసి బ్రాందిరెండింటను గలిపి ఒకగ్లాసునుబుచ్చుకొని రంగనాథరావుగారిని సమీపించి) అందించుటకనుజ్ఞ యొసంగవలయును.

రంగ—పోలసీ (Policy) కోసం అడిగితే వల్లకాదందునా?

సులో—(రంగనాథరావునకందించును) సుందరంగారూ! ఇదిగో తమగ్లాసు (అపవారించి) ప్రక్కగదిలో సర్వముసిద్ధపరచితిని.

సుంద—ఇక్కడచాలచక్కగా నున్నది.

సులో—(మరలగ్లాసులునింపి రంగనాథరావునకందింపబోవును)

రంగ—ఇప్పుడేగా నైనది. ఇంకచాలును.

సులో—మద్యపానమును అధరపానమును చాలుననరాదు.

రంగ—(త్రాగును).

సుంద—(తానొక గ్లాసుకూడ త్రావి)ఇక్కడ చాల చక్కగానున్నది—నాల్గునిముషములు చల్లగాలిలో తిరిగి వచ్చెదను.

సుగో—ఇక కొంచెముపోయుటకు సెలవా?

రంగ—వలదు—

సుగో—(సోఫాపై కూరుచుండి వికాసముగా వారిపై త్రావి) ఈ గ్లాసునుగూడ దీసికొనవలయును.

రంగ.—హాయ్ హాయ్ (త్రాగినపిమ్మట) స్వర్గలోకసుఖం ఇక్కడే చూపించేస్తున్నావు.

సుగో—(మరల గ్లాసు నింపుచుండును.)

రంగ—(గ్లాసును లాగుకొని) నీవంతు దీనది.

సుగో—యిదిగో త్రాగు.

రంగ—(గ్లాసునందుగల పోసి యుంచును)

సుగో—అంతవస్తే కొంచెమైనా గాక తమనోటితో త్రాగి శేష మొసగును.

రంగ—కొంచెగా మొదలుపెట్టి అలాగే చేస్తాను (కొలదిగ త్రాగి సుగోచన కిచ్చును)

సుగో—(కొలదిగ త్రాగి గ్లాసును రంగనాథున కందించును)

రంగ—(కొలదిగ తెలిసి) ఏమి వదు

సులో—ఎంగిలియని సందేహించుచుంటిరా! మద్యపానమునకు అధరపానమునకును యెంగిలిదోషము లేదు.

రంగ—(మైకముదప్పి) ఎవడేనా ఉందంటే పళ్లూడగొట్టాను త్రాగును.

సులో—(ఇంకను సమీపమునకరిగి) కొంచెము చక్కగానున్నది పిసరు దునా!

రంగ—(పూర్తిగా మైకముదక్కులచే తడబడుచు) వస్తాంటాననేంటి. అది తేసూస్తా పాడితే వింటా.

సులో—అయ్యగారికి కైపెక్కినట్లున్నది.

రంగ—(చేతితో సులోచనను తట్టుచు) కానీ! సిగ్గుపడుతున్నావేం ఇంకో పెగ్గేసుకో-కాని కన్నుమూసుకి టాను. ఏదీ వక్కపొడిపోలీ యిసురూ.

సులో—పాటలకేమిగాని నేను చెప్పినట్లు యిలాగు చేసెదరా?

రంగ—అడ్డేతేం—ఏం—ముద్దొస్తోంది నాకేంసెక్కు లక్షముద్దులు కురిపించేస్తాను.

సులో—ఈ శరీరమునే మీ స్వాధీనం చేసినాను. ముద్దెట్టుకున్నా పెట్టుకోకపోయినా యిదే

రంగ—వజ్రం లాంటి మక్కట యిస్తే సేవ్రు (ముద్దుకొని) నీశరీరము నాకిస్తే నా శరీరం నీకిస్తాను.

సులో—(వరాంబున నోవలో బ్రాంధి) ఈరాత్రి యిక్కడుండిపోవలెను. ఉండెదరా!

రంగ—రోజూ యిక్కడే వుంటాను.

సులో—చేతిలో చేయి వేయండి!

రంగ—చేతిలో చెయ్యేమి యేపుంది మెళ్లో గొలుసేస్తానుండు (గొలుసును జేబులోనుండితీసి మెడలో వేయును)

సులో—(సంతోషముతో, మరలనొక గ్లాసును నింపించియుండించు) ఇదిగో యిప్పుడు త్రాగుడు.

(సులోచన త్రావించుచుండ రంగనాధరావు త్రావుచుండగా యవనిక దిగజారును.)

తృతీయరంగము.

రంగనాథరావుగారి కచేరిసావడి.

(శర్మగారు పచారుచేయుచుండగా తెరతీతురు.)

శర్మ—సాయంకాలము పోయినపోక. ఇప్పటికైనను తిరిగిరాలేదట్టి, ఎక్కడికేగియుండును. ఎన్నడును రాత్రులయందిల్లు కదలని వాఁడు. నేఁడు రాత్రియంతయు పరస్థలమున నుండెనో!

ఉ॥ ఎచ్చటికేగియుండెనొ ము । రెచ్చటభోజన మాచరించెనో
యెచ్చట శయ్య నెట్టుల శ । యించెనొ వేరొక గ్రామమేగెనో
ముచ్చట దీరఁ జేయ వనితామణి । బొందెనొ యిప్పటికేని యింటికిన్
వచ్చినఁ జాలు నాకనుచు । భావము తల్లడమందు చుండెగా.

ఇంతకును మూలకారణుఁడు పాపాత్ముఁడు. నాని సహవాసము లభించినప్పటినుండియు బాబుగారి మధుసేవనమునకు మితిలేకుండెను. వ్యసనములకు హద్దులేకుండెను సకలదుర్వ్యసనములలో నాల్గు నెలలనుండి మునిగియున్నాఁడు. ఇంతకుముందు దుర్వ్యసనములు మాకందరకు మూలము గాని నేను చెప్పిన మాటలు వినకయే హితోపదేశము నిరాకరించుచు తొల్లి నాలుగు మాటలు కానవచ్చినవి ఇప్పటికని రాకయ్యె ను. ఏమిసేయుదును! ఎవ్వరికి చెప్పి కబురంపను. చెయిచేతులు విడిచి నవాశనగుటచే నాస్తికరముగ పాడగుచుండుట మాచినాఁడను.

[ప్రవేశము-సత్తెయ్య తొందరతో]

సత్తె—పంతులుగారండీ! బాబుగారు సుందరమ్మకొంపలో నుంగా కలిసొస్తున్నారండి

శర్మ—ఇప్పటికి మనస్సు కుదుట పడినది నుంచిది, ఎందుకుగాను యెప్పుడు విడిపోవునోగాని చెప్పఁగు ఇతని మనసు చక్కఁగా నగుచూచుకొందును (అందరును నిష్క్రమింతురు)

తృతీయాంకము సమాప్తము.

— - —

మధుసేవ

చతుర్థాంకము

పురవీధి.

[రంగడు బ్రాంది త్రాగుచు తూలుచు ప్రవేశించును]

రంగడు—పాట.

సారాతాగిసూడు, సొర్గలోకమొత్తాది,
తాగిసూడు, కల్లుతాగిసూడు, రమ్ముతాగిసూడు.

(1) గుప్పుమపీకులు వంచుకుంటూ, గుక్కెడుసారాతాగిసూత్తే,
సొర్గలోకమలదిగో, కాళ్లముందుకొస్తాది తాగిసూడు.

(2) కంటిని దబ్బునోపుకొని, కంచుద్రాములేసికొని కళ్ళుమూ
సుకొంటేను, కైలాసంసూత్తాను, తాగిసూడు.

తాగలేనిపిల్లలకవోసిందట, తాగలేని దద్దమ్మలు, నోరుమూసుకుమూలకూకోక తాగొద్దంటారు, నానుతాగితే యీసబ్బసామి యుండేటి, అమసచ్చినా, యీమసచ్చినా, సారాతాక్కమానన్ను. ఈ పెద్దన్నలంతా యేంకేత్రారంటె, అడ్డమొత్తే వాడలదంతా, తాగనోడి జన్మవేంజన్మంసి, అన్నిసూత్తే పాపంకూడాను. అందుకే తెల్లోడు ప్రతీవోడుతాగుతాడు, యేసున్నగారుకూడా తాగమనేసెప్పేరు ఈమాటంటె పెదన్నలంతా తలకొట్టుకోవాలి.

అ పా. కంగతాగినోడు । మునకైనసంసారి
తాగనోడు । రాలుగాయి

కాగితంతలోన ! తప్పేమి లేదురా
యిశ్వదాభిరామ ! యినరవేమ.

వేమన్నగారికంటె యిార్ప్య రూ తెలిసినోళ్ళేంటి కాగాద్దన్నోళ్ళు ఏం దుకుతాక్కూడదో సెప్పలేకపోతే కాలికిందనుంచి బలాదూర్, తాక్కూడదన్నోడు దగాకోర్, కాగాద్దన్నాడు దామభాజీ, కాగా లన్నాడే ఆడే తత్తం తెలిసినోడు, ఆడే దేవుణ్ని సూపిత్తాను. రంగా! నానేదేవుణ్ణయితే, సముద్రాలన్నీ కల్లుసముద్రం సారాసముద్రము చేసేవోణ్ణి బుద్ధిలేకా దేవుఁడికుప్పనీళ్లది, మంచినీళ్ళది, పాలది, పెరుగుది, నెయ్యిది, ఎన్నోపెట్టేసేడు. ఇయన్నీయెందుకంట, కల్లుదిరా పడితే మాంతాగేత్తామని యిా బాపనోళ్లు, ఆళ్ళకోసం దాన్నిదాచేసేడు. ఒక్కొక్కణ్ణే జుట్టుపాయదీసి, తంతే (తన్నును క్రిందపడును.) నిజంగా బాపనోడొచ్చేడనుకున్నానేస్.

[ప్రవేశము-సత్తెయ్య.]

సత్తె—అదేట్రా రంగా! పట్టీగొట్టేవు.
రంగడు—నువ్వట్రా సత్తెయ్యా! ఎవరో అనుకున్నాను.
సత్తె—ఎప్పుడుదిగేవేంటి రంగాన్నుంచి.
రంగడు—మొన్న లచ్చోరంనాఁడు.
సత్తె—రంగ మెల్లాగుందేంటి
రంగడు—ఎలాగుందేటి? మనూరలాగే వుంది.
సత్తె—అదికాదేస్! డబ్బెలాదొరికేది? పన్లున్నాయా లేవా! అది సెప్పరా?
రంగడు—పనికీ డబ్బుకీ లోటేంటి. గంటపనిశేత్తే కావలసినంతడబ్బు. డబ్బుకే లోటుందిట్రా రంగంలో.
సత్తె—నాలుగొంద లెట్టుకొచ్చేవేంటిరా?

రంగడు—ఉండరే, కర్నో! రాగిడో, పదిరూపాయలు, పెట్టి కం డువా యిదే తెచ్చేను.

సత్తె—ఇంతేనట్రా.

రంగడు—ఇదొహ్యాటి మనకాడుండేదేఁవుంటి, పెట్టమ్మోసేను. కండవా అమ్మాల్ని సూత్తుండాను. బాబుగారు బాగున్నారా! అమ్మగారొచ్చేరేంటి?

సత్తె—బాగానేవున్నారు. అమ్మగారురానేదు. కాని రంగా! నీవెట్టిన విత్తు చెట్టయిందిరా!

రంగడు—అదేంట్రా.

సత్తె—బాబుగారి కోపాలి సుక్కెచ్చేవుగావట్రా! ఇంక మారాజు రుసిమరిగే వొదలకేకుంతున్నారు.

రంగడు—సుక్కెచ్చేసమయిందేటి?

సత్తె—పైమదాలో! కొత్తమ్మగోర్ని చేరదీసేరు. అక్కడే రోజత్తు మానూఉండటం, వత్తే యింటి కోపాలొత్తారు నేకపోతే అదీ నేదు.

రంగడు—మునుపటెవ్వారం మారిందన్నమాట.

సత్తె—ఓ, ఓరదిగో సుందరంగా రొత్తున్నారు.

రంగడు—వత్తేయేం.

సత్తె—సుందరంగోరంటే బాబుగారిగుండికాయ

రంగడు—అయితేయెల్లు. (సత్తెయ్య నిష్క్రమించును.)

(రంగడు—ఈ మారాజపాదా లట్టుకుంటే సుక్కెకి లోటుండదు. ఎల్లి పాదాలట్టకు బతిమాలుకుంటాను.)

(నిష్క్రమించును.)

తెర వాలును.

—

ద్వితీయరంగము.

రంగనాథరావుగారికచేరి.

[రంగనాథరావుగారు కుర్చీపైగూరుచుండగా శర్మ యొకచో నిలువబడి యుండగా తెర లేచును]

శర్మ— నాయనా! రంగనాథరావూ! నీతో నొకటిరెండు విషయము లగూర్చి యొకింత చెప్పిపోవలయునని వచ్చితిని. ఇపుడు, పసితనమునుండియు నిన్ను పెంచిన ప్రేమచేతనే చెప్పుచుంటిని గాని వేరొండుగాదు

రంగనా— (తనలో) ఈతనికి కేడాంతిగా జిక్కితిని.

శర్మ— కొన్నిమాసములనుండి నీప్రవర్తన యొకింతయు బాగుగలేదు. అందుల కీబిల్లులును చిట్టాపుస్తకమును సాక్షులు. సంవత్సరము మొదలిడి రెండుమాసములైన గాలేదు; యెనిమిదివేల రూపాయలను స్వంతమునకై వాడుకొంటివి. ఇంతగా ధనము వ్యయించుట ఆపదలకు మూలము

గీ. ఆయమునుబట్టి తగురీతి । వ్యయమొనర్ప
వలయునేగాని యీరీతి । నమ్మసేయ
మూలధనమునకేని యు । బుట్టునెవ్వులు
గాన కనుగల్గి మెలగగా । గడగుమయ్య

ఆలోచించుకొనుము. దినదినమున నొక్కొకరాయిదీసిన మహాపర్వతమైన నేలమట్టమగుటకు సందియముండునా? పైగా నింకొక్క తగులాటమునుకూడ దెచ్చిపెట్టుకొంటివి

సీ. సద్బుద్ధిసేసి మేనిజవ । సత్వము లూడ్చును త్రాగుడబ్బె ప్రా
రబ్ధవశమ్ముచేనని య । రంబు విచారము నొందుచుండ మో
హాబ్ధిమునింగి యిట్లు లస । యుంబు ధనాంగనతో చరించుచో
నబ్దమునందునట్టి చెడుట । కడ్డము గల్గదటంచు నెంచుమా.

వ్యక్తురాలైన భార్యను పుట్టింటదిగవిడచి, యొక్కయాపాటవతో కాల ముగడపుటు త్తమముగాదు. ధనమే ప్రధానమగు రోజులందులపొందు శమకొంట్లకు దగదు.

రంగనా—మాసులోచనకు మానమే ప్రధానముగాని ధనము ప్రధానముగాదు.

శర్మ—ఎంత వెఱ్ఱిపడుచుంటివి.

చ. దినదిన మొక్కపూరుషుని । తీయనిమాటలనాదరించి యే
యనువునగాని వానివ్యాధ । యంబును గుత్తిడి లేనిమోహము౯
గనబడజేసి చిన్నియున । కాశము గల్గినయంత నేర్పుతో
ధనము గడించుకొంట విధి । తంబగు ధర్మము వేలందికి౯.

అట్టియెడ మీనులోచన ధనానురక్త కాదని తలంచుట పొరబాటగును.

గీ. తానువలచినదిరంభ । తానుమునిగి
నట్టిదియె గంగగానెంతు । రన్నసూక్తి
వినియు నీవేలయీరీతి । వెఱ్ఱిపడెదు
ధనమునందాశలేనట్టి । గణికగలదె.

ఇంతయేల; మీనులోచనకు-ధనాసక్తి గాదను మీనులోచనకు-ధనాపేక్ష గలదో లేదో తెలుపుటకీబిల్లులె చాలును, చూడుము. నేను నూరురూప్యములైన బాపుదని వ్రాసిన చీటి—

రంగనా—(చూచి) చంపితిరా ? లేదా ?

శర్మ—ఇదుగో చిఠా ! నిలువ యొంతయున్నదో తిలకింపుము.

రంగనా—నిలువ ఇరువది రూప్యములా ! అయిన సొమ్మును బాకీ లేదా ? ఇంకను మీచేతగల కాగితము లెవ్వి ?

శర్మ—చెల్లింపవలసినబిల్లులు, సుమారు రెండువందలు మొత్తము నకు—

రంగనా—ఈదినమునకు బిల్లులనాపుదము. సులోచనకుమాత్రము తె ర్కు సర్దుబాటుచేయవలయును. లేకున్నవది యేమనుకొనునో.

శర్మ—ఏమనుకొనినను దోసగు లేదు. ఇంక నామెపైగలమమకారమును విడచిపెట్టుడు. ఒక్కభార్యాయ మత్తవారింటికేగి రందు. వారు పదింబదిరావలసినదని వ్రాయుచున్నారు.

రంగనా—ఆలోచింత మావిషయమున.

[ప్రవేశము సత్తెయ్య.]

సత్తె—బాబుగారండీ! సుందరంపంతులుగారొత్తున్నారండి.

శర్మ—చెప్పమరచితిని. ఈసుందరమునింకలోనడుగుపెట్టనీయకుము. వీడే సర్వమునకు మూలకారణుడు

రంగనా—తప్పుగాన్పింపకుండ నిష్కారణ మాతని నెట్లుబొమ్మందును. కానంతతప్పుగాన్పించిన సులోచననుసైతము విడచిపెట్టెదను.

శర్మ—అట్లేకానిండు. ఆమాటమాత్రము మరువకుడు, నేనుపోయి వచ్చెదను.

(నిష్క్రమించును)

రంగనా—(తనలో) సుందరము నిచ్చటికైన బంపి సొమ్ము తెప్పింపవలయును. (ప్రకాశముగ) సత్తెయ్యా! సుందర మెక్కడనున్నాడు.

సత్తె—చావట్లో వున్నారండి బాబు.

రంగనా—తీసికొనిరమ్ము.

(సత్తెయ్య నిష్క్రమించును)

రంగనా—ఇనులో పదులో చేసి మోహంపుటిల్లాలిముద్దు దీర్పకున్న లాఘవముగదా!

[ప్రవేశము సుందరము]

రంగనా—ఎంతసేపయినదివచ్చి?

సుంద—ఇప్పుడే! శర్మగారిదో మాటలాడినట్లున్నారే.

రంగనా—అవును.

సుంద—ఏమని?

రంగనా—ఏమున్నది. సంతోషమునకు భరతవాక్యము చెప్పుమని. కాని నీవొక్కపని చేయవలయును.

సుంద—చేతులుగట్టుకొని సిద్ధముగానున్నాను.

రంగనా—కొలదిగా ద్రవ్యమిప్పుడత్యవసరముగా గావలసివచ్చినది. అందులకై యొక హారమునుగొనిపోయి యెచ్చటనైన గుదువ బెట్టి సొమ్ముగొనిరావలయును.

సుంద—మారువాడీలయొద్దకు నిక్కడికేగుదును. కాని వారి దవాధారణపువడ్డీదండనమరతులు.

రంగనా—అవసరమంతకంటె నెక్కుడుగదా! పోనిమ్ము. వడ్డీదండుగ లెందుకు విక్రయించిన—

సుంద—కాసులు మందముగనున్నవే.

రంగనా—ఈ ఆలోచనలతో ప్రొద్దుపుచ్చకుము. ఇదుగోహారము. ఎట్లో సొమ్ముతో నొకగంటలో రావలయును.

సుంద—చిత్తము. (అనిగొలుసు దీసికొని నిష్క్రమించును)

[ప్రవేశము సత్తెయ్య]

రంగనా—ఏమిరా!

సత్తె—టెలిగ్రాము వచ్చిందండి.

రంగనా—ఏది యిటు తెమ్ము. (తీసికొని చదివి తనలో) మరలనిదియొక తగులాటము. (ప్రకాశముగ) సత్తెయ్యా! శర్మగారికిచ్చి తగిన యేర్పాట్లు చేయుమనుము. 6 గంటలబండికి కాకుతీసుకొని స్టేషనునకు వెళ్ళవలసినదని చెప్పుము.

(సత్తెయ్య నిష్క్రమించును)

రంగనా— మనస్సేమియు బాగుగాలేదు- స్వయముగ నేను తీసికొని రాకుండగనే-అనుకొననియట్లు భార్యనేడిచ్చటికి వచ్చుచున్నానని యిచ్చినటెల్లిగ్రాము చూచినతోడనే మరింత చెడినది. (డ్రాయరుదీసి బ్రాందిసోడాపుచ్చుకొని) ఒక్కగ్లాసు త్రాగినగాని శాంతి చేకూడదు.

త్రాగుచుండగా తెర వ్రాలును.

తృతీయరంగము.

రంగనాథరావుగారి గృహమునందలి శయనాగారము.

(చక్కగ నలంకరింపబడిన గదియందొక పాన్పుపై సుశీలగూరుచుండి యుండగాఁ దెర లేచును)

సుశీల—

చ. జనకుఁడు వత్సవత్సనిన । పాపనమూని తిరస్కరించి నా
నినికి విధుండె దైవమని । సేవదలంచితి నిశ్చితస్వగా
మనమున నెంచునో నను సమాదర చిత్తము తోడ జూచునో
యనువలవంత నేను హృద । యంబును వీడదికేమిసేయుదున్.

కోట దలవెన్!! గోకటిపోటులకు వెఱచినట్లు కార్యము మించిన పిమ్మట చింతిల నేమిలాభము. ప్రాణేశ్వరుఁడు నాయెడనున్నది తప్పుగ గణించిన నాతని పదముల వ్రాలి క్షమింపుమని వేడుకొనియెదను. (గడియారమువంకఁ జూచి) అప్పుడే యొనిమిది కావచ్చినది. ఇంతకును నాథుడింటి కరుదెంచి యుండలేదు. ప్రయాణపు బడలికచే గాఁబోలు నేడదేమో శీఘ్రముగ నిద్దురవచ్చుచున్నది. ఇపుడించుక కనుమూసిన నిదురబట్టక మానదు నిదురించిన నయ్యది ద్వితీయాపరాధమగును — కాని — నే నిచ్చటి కరుదెంచినట్లు తెలిసినను ఒక్కమారైన చూచుటకేని వారు రాకుండుటచే నాపై గోపమూని యుండిరనియే తలంపవలయును.

లేదా కార్యాంతరవ్యగ్రుఁడై యింక లేక రాకుండ నుండవలయును. (గడియారము గంటలుకొట్టును) ఎనిమిది గంటలైనది. ఇప్పటికిం రారయ్యెను.

(తెరలో చప్పుడు.)

అదిగో కదముల సవ్వడి వినవచ్చుచున్నది. వచ్చుచున్నారు కాబోలును.

[తూలుచు రంగనాధరావు ప్రవేశించును.]

రంగనా—కొత్త పెళ్ళికూతుగా రెక్కుమన్నారేంటి. ఇదుగో పెత్ర చ్ఛంగా వున్నారే. ఓషూపుషూష్టాం. హాలో డియర్ ఎంప్రెస్ (H llo Dear Emyress.) ఏంచేస్తున్నావ్. ఇంతలో వస్తావనుకో లేందే వచ్చేషేవేం విదానించి చూచి పుట్టింటో బాగా తయారయ్యొవచ్చేషేవన్నవగాట. మూడేళ్ళకూ ముస్తాబ్చేస్తా తయారయేవే! తూలుచు—నీ కీనాల ముస్తాబ్లోటే పార్టీ (party) చేస్తానుండు. (ఒక కుర్చీపై కూరుచుండి)

సుశీల—(తనలో) ఏమిటీ యనవాలకము స్వచ్ఛమైన బ్రాహ్మణకులమున పుట్టికే. అట్టి ఏఃనోట రావలసినవా యిట్టి భాష! ఈనిరరీతమేమి ఈమూడేండ్లలో మతిదప్పినదా! లేక గ్రహావేశమైన సోకినదా! అయ్యో! ఇంతటి వికారాకార మెట్లుగల్గినది. నిక్కముగా నాభర్త నేనిప్పుడు చూచినట్లుగనే యుండెనా? లేక స్వప్నమున నిట్లు కనుగొనుచుంటినా! విదురయే మొటి గనివారు స్వప్న మెట్లువచ్చెను!

సీ. కదియారు వన్నెల । బంగారు నిరసించు
మైఛాయ యేరీతి । మాసిపోయె
మరునైన మరపించు । మురుపుజూపించెడి
చక్కదనంబులే । ఫక్కపోయె

అగ్నిదేవుని దీప్తి । కరయుగా నెవ్వయైన
బ్రాహ్మణ తేజ మాఱ్చంగి పోదు
పలికిన రత్నంబు । లోంలుక బల్కెడు నట్టి
చాతుర్య మేరీతి । నమసిపోదు

గీ. ఇట్టి భీకరరూప మేలెట్లు గల్గె
వింతగా బల్కు దోవ మేలేరిగల్గె
నేకతంబున నిట్లు మూ । డేండ్లలోన
వింతగా నీరు చిక్కి కృశింపనేల

రంగనా—ఏం బాలో చిత్తూ వ్నావు. ఎన్తా రిసీవ్ (Receive) చేయాలో
ఆలోచిస్తున్నావా ! ఇదుగో సాంటంకనక మెలా చేసినావు రే.
నీయిష్టంవచ్చినట్టు కానీయే. నౌ కమాన్ (Now Come on).
రమ్మంటే రావూ? నువ్వు రాకపోతే నేనేవస్తాను. (లేచి సమీ
పించును. సుశీల దూరముగా పోవును) కరుగెట్తావేం.

సుశీల—(తనలో) అమ్మయ్యో ! ఇంకేమున్నది. కొంపమునిగిపోయి
నది. ఇంతవరకేమో అనుకొంటిని ఇప్పుడు సమీపమునకు
రాగానే బయలుదేరిన గుర్నాపన నిజమింతింగించినది. విద్యల
పాండిత్యమునకు దోడు పానమునకూడ పాండిత్యము చేకూరి
నట్లున్నది

రంగనా—పరుగెడే మాట్టరం యిడిసి పెడ్తావా! లాకొట్స్తా! టప్పు
టప్పు. పెళ్ళికూతురుగారు సిగ్గుపడుతోంది. అవునా ! సిగ్గుం
దేంటి (జేబులోని సీసాదీసి) ఇదుగో యీ పెగ్గేస్కో సిగ్గు
పికారౌతుంది

సుశీల—అమ్మయో బ్రాండీసాయే

రంగనా—బెదిరిపోతున్నావా ! ఇదుగో యిమందే సిగ్గుకి సింటకి—
కులుక్కి—కులాసాకి మంచిమందు—

సుశీల—త్రాగుమురా!

రంగనా—త్రాగితేనే మజా! తాగకపోతే టట్యం తెలిసికోదమా!

సుశీల—త్రాగుట తప్పుగాదా!

రంగనా—తప్పంటే దవడూడగొడ్తా. ఎవడాతప్పనేవాడు- తాగని వాడెవడున్నాడు. ముప్పెమూడుకోట్లదేవతలు సుర తాగే సుర లయ్యేను. ఇక్లో ముందు నేను టాగిస్తాను తరాటే నీకు టాగినంతపోస్తాను (తాగును.)

సుశీల—దైవమా! ఇట్టి యనర్థమును కూడ కల్పించితివా?

సీ. పరకాంత లెదురైన । శిరమెత్తి చూడడు
పెద్దలయెడ భక్తి । విడువబోడు
పరిహాసమునకైన । పలుకఁ డసత్యంబు
యాహన్నమును ప్రేమ । నరయుచుండు
బీదసాదల నెల్ల । ప్రియమున బరికించు
న్యాయంబు విడనాడి । నడువబోడు
పరిచారకులకైన । పలుకఁడు కోపించి
పరుల నాకడలాదు । వదలబోడు

గీ ఇట్టి విమలచారిత్రుఁడ । కిట్టు లబ్బె
హేయమగు నట్టిదైన పా।నీయసేవ
కటకటా! యింక నెట్టు లీ। కాపురంబు
సేయగా నౌనొ మదిఁ దల । పోయజాల.

రంగనా—(మరల త్రాగుచు) సందేహిస్తావేం. తాస్తచ్చుకుంటే కడి వాడు దిన్నటాప్పు—సూను. (లేచి యామెచేయిపట్టుకొని లాగును)

సుశీ—(తప్పించుకొని) అబ్బా! కంపు, దుర్వాసన భరింపజాలను.

రంగనా—ఆ—ఆ ఆ! కంపూ! మొగిలిపులా! సువ్వాసనతోనుంటే కంపూ, తరోత కావలంటే నాథం లేదు. (త్రాగివేయును) ఏదీ ఇంకియ్యాళ టాగను. కూచో, ఒకపాటకానీ. వద్యాక్షిలా పాడితే ఫస్టుక్లాసు విస్కీ—మధురంలాపాడితే మంచిబ్రాండి.

సుశీ—(తనలో) ఓహో! వ్యాపారము తవలకు గూడ వచ్చినదా యేలరాకుండును!

గీ. గర్భమందున నక్షత్రి | గలిగినంత
వ్యాధులన్నియు దేహంబు | నాశ్రయించు
పగిది మధుసేవకులవారు | పడినమొదల
నదియె తెచ్చు నితర దుర్వ్యసనములను.

రంగనా—పాటము ఇటు పాళ్ళేస్తా, సూసు నే నాస్తాను, పాడ్తాను-నేచి పాడుచు పాడబోయి పడును.

సుశీల—అయ్యయ్యో! ఇదేమి ప్రమాదము (సమీపమున కరుగబోయి) హా! దుర్వాసన గింతికేని సోకియున్నది. ఏమి చేయుదును. సమీపింపలేను దూరమునుండియు జూచుచు నెందుకు పిలిచెదను. (సమీపించి) "నాథా! అట్లు పడిపోతివేమి పద్భుతి కలలేదు గదా మాటలాడవేమి! కటా! స్మృతి యెఱుంగకుండ పడియుంటిరి, ఆగర్భశ్రీమంతులరై, ఎంత కన్నురుగక ఎల్లారు ముసిగి బెపబడిన యీశరీరమిట్లు కటికరాళ్ళపైబడి యుండవలసినదేనా! శయ్యాతలంబునకైన గొనిపోవ యత్నించెదను. (యత్నించి) అయ్యో! సాధ్యము కాకున్నది. ఇతరుల నెవ్వరినైన బిలుతమన్న నిట నెవ్వరును లేరు. నిస్సహాయనై గాఢదుఃఖాంధకారావృతచిత్తనై-యీ నిశాశేషము నేను గడుపవలయును గదా! దైవమా! నాకొసగ్గిన యపరాధమేమి. ఇట్టి విషమపరీక్షలకు బాలునే

యుంట పేరు కగునా ! ఇట్టి సమయముల నెట్లు ప్రవర్తింపవ లెనో తెలియంగదు. అట్లాచరించిన వారివలన వినినదైన యుండ లేదు. నాథా ! నాథా!! ఇందేమి సుఖమున్నదని యభ్యసించితి రీమధుపానము. కృశించిన మేనితో కళావిహీనమైన మొగములతో మూచబాఱినయవయవములతో సొక్కుచు సోలుచు, తొట్రుపడుచు వదరుచుండుటయే కాక యంత కక్కుడుగ నేమిసుఖ మనుభవించుచుంటిరి. నాథా ! నాథా!! తమ హితాభిలాషులగు విశ్వనాథశర్మగారైన మిమ్ము మందలించలేరి గదా !—ఏమి నా తెలివి. ఒకరు మందలించిన మాత్రమున మాయునది దురభ్యాసమా యిది—

రంగనా—(ఒకప్రక్కకు తిరిగి) ఏదీ ! యింకో గ్లాస్.

సుశీల—మైమఱచియున్నను మద్యముమాత్రము మరువరైరి. ఇది మధుసేవాపరాయణులకు నైసర్గికము కాబోలును. అదేమి అట్లు తడవులాడుచుంటిరి నాథా! లెండు.

రంగనా— (జేబులోనుండి యింకొకసీసాను వెలికిదీయును)

సుశీల —(భయమున) అబ్బా! యింకొకసీసాదీసిరే ! ఈవఱకు గ్రోలినది చాలకనే! అబ్బా! మద్యపానము మితియుమితియు నెఱుంగదందురిదియే కాబోలును అదే త్రాగుటకు యత్నించుచున్నారు ఊరక భ్రాంతచిత్తనై నిలువబడిన లాభము లేదు. ఇంకనైన నీ దురభ్యాసము మాన్పింపవలయును. చరాలున సీసానులాగి! మద్యరసమా! నేటికి నన్ను దాకునంతటి యవస్థ గల్గించితివి గదా ! ఖండఖండాంతరములనుండి నిరంతరప్రయాణము సాగించి కర్మభూమియగు నార్యావర్తమున ప్రవేశించితివి ఈకలియుగంబున నిరంకుశప్రభుత్వము గల్గి కోటానకోట్లను నీకు దాసులనుగా జేసికొనగల్గితివి గదా !

౬. ఖండాంతరంబుల / గడచుండి చనుదెంచి
భారతదేశంబు / జేరినావు
అగ్రవర్ణుల యిండ్ల / నుండెడు జొచ్చి స
దాచారమును జెఱ / వణచినావు
కొంగల బెగ్గాళ్ళ / కోటానకోట్లను
పేదభిక్షక గా / వించినావు
పాస్తానముల ప్రకా / శింపు గాంచి వానినా
మాములను మొదలంట / మాపినావు
౭. పెక్కు సంసారముల బూల్చి / వేసినావు
పాత్యలకు పెంతు కారణమై / యుండినావు
నీ ప్రభావంబు నాకు వర్ణింపనగునె
మధురతరమైన యుష్ట్రిమా / యుద్యానము.
(పారాయగాను పారనైమను.)

పాత్రాలును.



మధుసేవ

పంచమాంకము.

రంగనాథరావుగారి కచేరిచావడి.

[విశ్వనాథశర్మ ఆలోచనాధీనుఁడై యుండగా తెర లేచును.]

విశ్వనాథశర్మ—ఆహా! మధుసేవామాహాత్మ్య మవర్ణనీయముగ నున్నది. మా రంగనాథరావుగారు మధుదేవత నుపాసించుచు ప్రపంచమునే మరచినట్లు గాన్పించుచున్నారు.

ఉ. ఎఱుగడు ముందు రాగలుగు । హీనవిపద్దశ, యిక్కడేని గు
ర్తెఱుగడు పాపిద్రోహము గ । ణింపడు రాబడి యుద్యమంబు మే
లెఱుగడు, యింతయేల వ్యాధి । యేర్పడి యింటనె యున్న జూడ దే
దెఱుగడు నిట్టివాని సిరి । యేల త్యజింపక యుండు నక్కటా

తొల్లిటికంటె దురభ్యాసము లధికమైనవి పానము, జూదము, వేశ్య. ఆహా! ఇంక మనుజుని చెఱుపుటకు గావలసిన దేమున్నది. ఇంచుమించుగ గ్రామములన్నియు తనఖాలలో నున్నవి కట్టా! ఎంతగో నితని ప్రవర్తనము మారిపోయినది.

సీ. పరకాంత జూచుటే । పాపంబుగా నెంచు
వాఁ డిట్టి వానుల । పజ్జ కేగె
మద్యపాన మటన్న । మాటయే విననట్టి
వాఁడు ద్రాగుట కల । వాటుపడియె
వ్యవహారముల తాన । స్వయముగా వీక్షించు
వాఁ డుదాసీనుఁడై । వఱలుచుండె

ఆలుబిడ్డ లాకలైన | నిలచి యుండగని
వాడింటిదారియే | బట్టకుండ

గీ. ఇంటశోకమున తపించుచున్న
భార్యతో నొకనాడైన | బలుకకుండ
హితము జెప్పిన తప్పుగా | నెంచుచుండ
నిట్టి సంసారి బాగగు | టెట్లు లింక.

శక్తియుక్తులన్నియు ధారపోయుచుంటిని. కాని నాయత్నమునకు ఫలము చేకూరుననుట కలలోనివార్తగానున్నది. ఎన్నివిధముల బోధించితి; నాదర్శచారిత్రముల నుదాహరణముగా నొసంగియుంటి- అంతయేల నాతని స్థితిగతులు క్రమక్రమముగా తరుగుచుండుట ప్రత్యక్షముగా జూపితిని. వ్యర్థమయ్యె నాయుపదేశములు.

గీ. బూడిదను మంచిపన్నీరు | బోసినట్లు
చవిటినేలను విత్తుల | చల్లినట్లు
మూర్ఖునకు విద్య జెప్పగా | బూనినట్లు
వ్యర్థమయ్యె నాయుపదేశ | వాక్యతతులు

కానిమ్ము. మరియొకసారి ప్రయత్నించెదను.

(పరిక్రమించు తెరయెత్తబడును)

[రంగనాథరావు కూర్చుండి యేవో కాగితములను జూచుకొనుచుండును.]

శర్మ—(తనలో) బాబుగా రొక్కరే యున్నారు. ఇదే తగిన సమయము.

రంగనా—శర్మగారూ! వచ్చితిరా! ఈకాగితములను నాకు బంపించితిరేల?

శర్మ—మీరు స్వయముగా జూడదగినవి.

రంగనా—నాకిప్పుడు తీరిక లేదు

శర్మ—కొంపమునిగిపోవుచున్నను తీరికయే లేదా! వర్తకులయి లకై యధికారులెచ్చటను నిలువనీయకున్నారు.

రంగనా—ఇపుడు నావద్దమాత్రము ధనమున్నదా! నిరటివలె నింకొక గ్రామము విక్రయింపవలసినదే.

శర్మ—ఏగ్రామము? అన్నిగ్రామములు తాకట్టులలోనున్నవి. అయినను యిప్పుడు కొనువారెవ్వరు? కావుననే తమతో నాలోచించుటకు వచ్చితిని.

రంగనా—ఇప్పుడేమి చేయమందురు?

శర్మ—నాయనా! సంతోషము ఎన్నిదినములకబ్బినది. ఇన్నిదినములనుండి నీకు నేనేమి చేయుమని చెప్పితినో యదే చేయుమందును. నా సంకల్పమును వదలుము.

రంగనా—సందర్భము లేని మాటాడుచుంటిరి.

శర్మ—చెప్పినదో లేదో తెలియజెప్పెదను. మీకు ప్రత్యక్షప్రమాణములు కావలసినవి కాదా?

రంగనా—అవును.

శర్మ—మీహితాభిలాషకు మీయందలి యనురాగమునా నేను చూపెదను. మీ రందులకు [illegible].

రంగనా—అంగీకరింతును. యీ వారికే చెప్పితిరిగదా?

శర్మ—(రహస్యముగ) నీదో చెప్పి ఇట్లు చేయుము.

రంగనా—మంచిది. ఇక మీ ప్రయత్నమున నుందును. నేనింక గృహమునకేగి నేనుండే యుండెదను (నిష్క్రమించును.)

శర్మ—నేటికి నాపల్కు లోకింతని యెను. పరమేశ్వరానుగ్రహమున నేడు నాయత్నము ఫలించెనా యీతని నిక్కమైన కొంతవరకు బాగుచేయవచ్చును.

[ప్రవేశము-సుందరము.]

సుంద—(తనలో) నే డీవల దిక్కెదనున్నదే!

శర్మ—శాంతులుగారూ! రెండు మీగారికి ఉత్తరములున్నాయి.

సుంద—బాబుగారెక్కడికేగియుండిరి?

శర్మ—తొందరగా బెజవాడ వెళ్ళవలసి యుండుటచే వెళ్ళియుండిరి.

సుంద—అయ్యో! వారితో మాట్లాడవలసియున్నదే.

శర్మ—రేపురాత్రివఱకును రారు

సుంద—మంచిది సెలవు

శర్మ—ఆగుండు, మీతో నొకటిచెప్పవలసియున్నది. సులోచనకు కొంత దబ్బుపంపుమని—

సుంద—నేనే పంపుదు

శర్మ—మీచే పంపుమనిరి. ఇంకొకటి మొదట నమస్కారము లేక మీ చేతికే యివ్వవలెననిరి..

సుంద—ఆయన మొదట సొమ్ము దెప్పించుడు.

శర్మ—నేనేపోయి గొనివచ్చెద నమూన కూర్చుడు.

(నిష్క్రమించి యొకనోటును గొనివచ్చును)

శర్మ—అయ్యా! ఇదిగో నూరురూపాయల నోటు, తప్పక ఆమెకందజేయుదురుగాదూ!

సుంద—నా సందేహమున్న నింకొకరిచే పంపుదు.

శర్మ—శాస్త్రివాడవు! నీమొద నాకు సందేహమా! పరాకుపడెదవేమో యని మరల చెప్పుచుంటిని. నమస్తేయ్యా!

[ప్రవేశము సత్తెయ్య]

శర్మ—ఈ కాగితములను నాయి తీసికొనుచున్నా. సుందరం సొమ్ము భద్రము సుమా. చేతిలోననే యుంచుకొంటిని. రమ్ము పోదము. ఇంటివద్ద వైదికమున్నది.

(ముగ్గురును నిష్క్రమింతురు తెరవాలును)

ద్వితీయరంగము.

సులోచనమందిరము.

[సులోచనయు-రహీముసాహెబును యుండ తెర లేచును.]

సులో—నేడిప్పుడు వచ్చితి వేమి ? జమీందారుగారు వచ్చుచువేళ యైనది.

నవాబు—పంతుల్కి బెజవాడ యెల్లేదు.

సులో—నీ కెవ్వరు చెప్పిరి?

నవాబు—సుందరంపంతులు బోల్నా.

సులో—మరల నెప్పుడు వచ్చెదరు?

నవాబు—ఎప్టోవస్తాడూ జే! మాకింగ్లీసెయ్యడాన్కి పావకాళం దొర్కిండీ అని, నానివార్కి దర్శనం చెయ్యవాలా ఉద్దేశ్యం తోవచ్చియేళాం.

సులో—చీరదెచ్చెదనంటిరి దెచ్చితిరా?

నవా—నవాబ్బిడ్త కల్తీసెస్తాడూ ఇద్గోసూను మాదిగులాబిసిల్కు తల్తళా మెరిసిపోతావుంది.

సులో—మంచిదే దెచ్చితిరే.

నవా—ఇక్యారకంతెస్తే నానివార్కి నిండా కోపంవస్తదీ భయం.

సులో—మీ రుదారశీలురు.

నవాబు—కాకపోతే, ప్యారీ! ఒక్కముద్దు మాకీ తిన్పించు.

(ముద్దుపెట్టుకొనును.)

సులో—ముద్దులకు తొందరవచ్చినదా ! చాల్లెండు.

నవాబు—హా ! కోపం వస్తావుండాది ప్యారీ! నీకి కోపంవస్తే మాదీ పాణం వాదూ పరారిసెస్తాడ్, (దగ్గరకులాగుకొని) రాత్రి రెండుజాముల్కి రావడాన్కి బలె కష్టంగాయుండీ.

సులో—జమీందారుగారుందురు.

సులో—అయితే మాకేరావద్దూసెప్తావేం. ఉంటే వాకేవుంటావాలా లేకాపోతే అడ్కొవుండవాలాసెప్పు, ఎవ్వర్కొకుపీ సెప్తావ్.

(తెరలో తలుపుతలుపు)

సులో—అరే! జమీందారుగారు, గ్రామములో లేరంటివి, చప్పున నీదొడ్డిమార్గమునపొమ్ము.

(తెరలో-తలుపు తలుపు)

(సాయెబు నిష్క్రమించును)

సులో—ఈచీరచూచిన ననుమానపడును. పరుపుక్రింద దాచెదను.

(అట్లుచేసి-తలుపుతీయును)

[ప్రవేశము-రంగనాధరావు]

రంగనా—ఏమిచేయుచుంటివి.

సులో—పరుంటిని. ఇంచుక నిద్దుర బట్టినది.

రంగనా—(తనలో) నవాబుదాటిపోయినట్లున్నాడు. ఊరక నడిగి లేదనిపించుకొను టెందులకు.

సులో—బెజవాడ వెళ్ళియుంటిరట.

రంగనా—వెళ్ళితిని. కాని నేనెవ్వరిని కలిసికొనగోరి వెళ్ళుచుంటినో వారు గ్రామమున లేరని తెలిసినది. తోడనే వెనుకకు తిరిగి వచ్చితిని.

సులో—నేనొంటరిగా నుండవలసివచ్చునేమో యని భయపడి యుంటిని.

రంగనా—ఆయాసముగానున్నది. ఒకబుడ్డివిస్కీతీసికొనిరమ్ము.

సులో—నిన్నటి సేవ మేమాత్రమో యుండవలెను. అవునుకాని బుడ్లు తెప్పించుటకు లెక్కపంపెదనని పంపినారుకారేమి?

రంగనా—సుందరము లెక్కదెచ్చి యీయలేదా?

సులో—ప్రొద్దుటనుండియు వారిజాడయే లేదు.

రంగనా—(ఇంచుక కోపమున) సరే యున్నది గొనిరమ్ము.

(సులోచన నిష్క్రమించును)

రంగనా—చిత్రముగనున్నది. నేను బెజవాడ కేగితినని దెలిసినవాడా తడొక్కడు, ఆతడిక్కడికి వచ్చియుండలేదట ఈమెకు నేను బెజవాడ కేగితినని యెవ్వరు చెప్పియుందురు. సరే ఈవిషయ మాలోచింపవచ్చును.

[ప్రవేశము. బ్రాందిసీసాతో సులోచన]

(గ్లాసులో మద్యమును బోసి యందించుచుండును. రంగనాథుండు త్రాగుచుండగాఁ దెరవ్రాలును.)

తృతీయరంగము.

రంగనాథరావుగారి గృహము.

(సుశీలవిచారగ్రస్తయై యొకకుర్చీపైఁ గూర్చుండియుండగ దెర లేచును.)

సుశీల—ఎన్నివిధములనో ప్రయత్నించిచూచితిని, కాని నాథుని మానసమిసుమంతయైన మరలదయ్యెను. కట్టా ! నానాటికీదివాణము తలమున్కలగు నప్పులబడియున్నది. ఇంక బాగుపడుట కిట్టి యవకాశమును గాన్పించుట లేదు. ఏమి నా వెఱ్ఱి ఇంకను బాగుపడుటయా !

గీ. వహ్నిచేఁ గాల్పబడినట్టి । పాదపములు
ప్రోదులయ్యును జివురింప । మొదలుపెట్టు
కాని మధుసేవచేతను । కాల్పబడిన
జనులు గ్రమ్మర తలయెత్త । జాలువారె.

లాగుకొనునట కలలోనివార్త. నేడో రేపో దివాణమంతయును— రామరామ వేలము వేయబడును గాబోలును. ఎంతటియవస్థ మాకౌ నెదురుచూచుచున్నది—సకలైశ్వర్యములకాటపట్టై లక్ష్మీనిలయమున నొప్పుచు, నిలప్పుడు కలకలలాడుచుండు దివాణమిప్పుడు కళాహీనమై కళానిధిలేని రాత్రివలెయున్నది. కృష్ణా ! మమ్ము కాపాడువారు, మమ్మీవిపత్సముద్రమునుండి యుద్ధరించువారెవరును లేరా !

[ప్రవేశము శర్మగారు]

శర్మ—అమ్మా ! నేనుంటినిగదా !

సుశీల—జనకా ! వచ్చితిరా ! మీతో నొక్కవిషయమును మనవి చేయవలయునని కోరుచున్నాను

శర్మ—ఏమది.

సుశీల—దివాణమింకను నిలువబడదనుట సత్యమే. కావున నొకించుకమును మేలొక్కమాటనుంచితిని గదా !

శర్మ—ఏమి సెలవు.

సుశీల—నా భూషణములు సుమారు పోయినపోను యింకను నైదు వేలవరకు ఖరీదు చేయగలవు. వాని నమ్మివేయుడు.

శర్మ—ఎట్టి కర్ణకఠోరములగు మాటలు వినవలసివచ్చెను. అమ్మా ! ఆడుబిడ్డల కాభరణము లిచ్చి సంతుష్టియే కాని నా కాభరణములమ్మియెఱుంగను. (దుఃఖించును)

సుశీల—అయ్యో! నాకొరకై, నాగతికై దుఃఖించుచుంటిరా వలదు వలదు. గత్యంతరముగాన్పించదు (తలదాచుకొన నొకచిన్న యిల్లును మాకై కొని సిద్ధపరచియుంచు.

శర్మ—కుమారీ! ఈ భృత్యునిగృహము పవిత్రము సేయకూడదా?

సుశీల—వలదు; వలదు;

శర్మ—తమచిత్తము;

సుశీల—ఇంక నేమైన నూతనవిశేష ములున్నవా!

శర్మ—బాబుగారికి కొలదిగ పశ్చాత్తాపము జనించినట్లున్నది.

సుశీల—ఎట్లు.

శర్మ—సుందరమునకు గనబడకుండగనే తిరుగుచున్నారట. వానితో
మైత్రి త్వరలో వీడగలరని తోచుచున్నది.

సుశీల—వేశ్యాపిశాచముగూడ వదలిన బాగుండును.

శర్మ—అందులకు విశ్వప్రయత్న మొనరించుచుంటిని.

సుశీల—మంచిది నేజెప్పినది మాత్రము మరువకుము.

శర్మ—చిత్తము. సెలవుదీసికొందును.

(శర్మ నిష్క్రమించును)

సుశీల—ఓమనస్సా! పరాత్పరునామస్మరణమైన మరతువు. నిన్ను
మాత్రమీజన్మమున మరువముగదా!

గీ. అఖిలలోకైక నాథు పా।దాబ్జసేవ
మరచిన నొకవేళను నేను। మరతుగాని
నీపవిత్రాక్షరంబుల। నెపుడుమీర
జపముజేసెద మరువకీ। జన్మమందు.

ఇంక లోనికేగి వస్త్రములను శర్మగారికడ కంపెదను.

(నిష్క్రమించును)

తెరవ్రాలును.

తురీయరంగము.

[ఒక చిన్న యింటను సామాన్యమగు దుస్తులను ధరించి సుశీల యొక
బల్లపై గూర్చుండియుండగ తెర లేచును]

సుశీల—అక్కటక్కటా!

సీ. పూర్వార్జితములైన । భూషణజాలంబు
కల్లుసారాలకు । చెల్లిపోయె
యొడలిపైనగ లెల్ల । నొలిచి భోగపుదాన
యింటిలోవలగుప్పి । రించనయ్యో
గ్రామంబులన్ని సర్కారుపన్నులకునై య
పుడపుడొకటిగా । నమ్మనయ్యో
తలదాచుకొనవీలు । గలుగకుండగ నింట్లు
వాకింట్లు తాకట్టు । వాతబడియె
కరువునశియించె కీర్తికి । భంగమొదవె
తిండికఱవయ్యె బాధలు । తీఱవయ్యొ
మద్యపానము నీమహా । త్మ్యంబుచేత
కలుగరాని దురవస్థ । గలదె జగతి.

అదృష్టదేవత మమ్ములను త్యజించినను విశ్వనాథశర్మగారు మాత్రము మమ్మావిపత్సమయమున విడువక కన్నతండ్రికంటె నెక్కుడగు వాత్సల్యమున కాపాడుచున్నారు. వేయిజన్మములెత్తినను వారిఋణమును దీర్పజాలను. కొంతవఱకైన నా స్థితిని నిలువబెట్టుటకై యాతడు చేయుచున్న ప్రయత్నములనంతములు......కాని చెయిదాటిపో యినపిమ్మట లభించు టసాధ్యముగాదా?

(తెరలో చప్పుడు)

సుశీల—శర్మగారు కావలయును పిలచుచున్నట్లున్నది తలుపుదీసి చూచెదను. (తలుపు తెరచును)

[ప్రవేశము-రంగనాథరావు]

సుశీల—(రంగనాథరావుగుఁజూచి) ఆహా! ఏమినా భాగ్యము. నాథా! మీకొఱకై యనవరతము పరితపించుచుంటిని.

ఉ. ఎప్పుడుగాంతు మిమ్ము నహ్నాద (తేశ్వర! మీయనురాగమింక నా
శక్యము ప్రీత్రమానముచు (నిచ్చట చారక మూకవాలుకై
దప్పకమాపునిల్పి జల (దంబులరాక నిరీక్షసేయు నా
చొక్కపవేచియుండి మిము (జూచి తరించితి జీవితేశ్వరా !

అనుగ్రహింపుఁడు.

రంగనా—

ఉ. గాలమునందు గ్రుచ్చు నెఱ (కై చని మీను నశించుపోల్కి రో
యాలు నటించుప్రేమ న్వాద (యంగతమైనదగా దలంచి ప్రా
ల్మాలి దివాణమంతయును (మంటనుగల్పియు సిగ్గులేక ప్రా
ణాల భరించియుంటి కరుణా వను నీవె పరిగ్రహింపుమా !

నీవె నన్ననుగ్రహింపవలయును. నీయెడ మహాపరాధము గావించి యుంటిని. మంచిరత్నమును త్యజించి మసిబొగ్గును బట్టుకొని ప్రాకు లాడి యుంటిని.

సుశీల—ఎంతమాట బల్కితిరి మిమ్మనుగ్రహించునంతటిదాననా? యెప్పటికిని నేను మీపాదదాసిననుట మరువవలదు. మీరు సురక్షితులై యుండిన చాలును లక్షదివాణములు గంగగలసి నను దుఃఖింపను. రండు కూరుచుండుడు.

రంగనా—కూర్చుండి (తనలో) ఎంతటి విశుద్ధానురాగము. నిష్కారణముగా మదాంధుడనై న్యాయదూరుడనైతిని. (ప్రకాశముగ) ఆహా! ఇట్టి గుణరాశివనుట యెఱుగనైతినిగదా! (దగ్గరకు దీసికొని) అయ్యో! ఇదేమి! ఇంతగా కృశించితివేమి, కట్టా! సర్వమునకును మూలకారణ మేనేగదా?

గీ. మధురరససేవనము వెను (కుంటబోల్కి
క్రిమ్మినాదేహ మెల్లను (గాల్చినైచ

ఉండ నాయీదచింతతో నున్న కతన
నీవుకూడను చిక్కి కృశించినావు.

తల్లి లేని బిడ్డవని గారాబముతో బెంచిన నిజనతుఁడీవు నిట్లు జూడ నెంతస తాపమునోగదా !

సుశీల—మహాభాగా! నాకై చింతింపవలదు. నాకొఱకేగాదు యిక దేనిగూర్చియు చింతింపవలదు ఆకస్మికపరివర్తన మవర్ధదాయకమని వినియుంటచే రాత్రి మీరు రాకుండుటచే కంటికి మంటికిని సంతతధారగా నేడ్చితిని.

రంగనా—ఈ తినవ్యాధయుని యాకస్మికపరివర్తనము లేమిచేయజాలవు

సుశీల—చేయజాలకనే యుండినచో యనియేగినా వేయిదైవముల కెన్నైన మొక్కుకొనుదును.

రంగనా—ఏమికర్మయోగమును భక్తికేన గనుట భాగ్యములేక, నంతాపపడుటకగునె—

సుశీల—ఎనుబదినాల్గులక్షల జీవరాసుల నాహారమిచ్చు పరమేశ్వరుఁడు మనకుగడుపు మార్గము జూపింపకుండునా? మనయున్న యెడల నేదో యొకమార్గమున జీవయాత్రను సాగించుకొనవచ్చును.

రంగనా—చేత నేగాశియు లేనివాఁడ మనసుండిన యాత్రయున మాబ్రతుకుదెరవు లభించునా? ఎంత వెఱ్ఱి వనుచుంటివి.

సుశీల—నాహితవాలించవరా !

రంగనా—సందేహమేమి నాహితాభిలాషివగు నీపల్కు లాలింపకుందునా?

సుశీ—మధుసేవకు స్వస్తిచెప్పుడు. ప్రాణ్యతోను ధనంబున మధుసేవ వలన గల్గిన యిక్కట్లనెటి గితిరిగదా?

రంగనా—ఎట్లు మానగల్గుదును. ఒక్కనిముషమాలస్యమైన ప్రపంచమే తల్లక్రిందులైనట్లు గుండె దడదడలాడును. శిరము గిర్రున తిరిగిపోవుచుండును. నాలుక పిడుచకట్టును.

సుశీల—ఒక్కమాసముదినములలో నేను మీచేత త్రాగుడు మాన్పింతునా? మనోనిగ్రహముగల్గిన మద్యపానమునేగాదు, అంతకెక్కుడగు కార్యముల సాధింపవచ్చును.

రంగనా—మద్యపానము మాన్పించిన మహోపకారివగుదువు.

సుశీల—ఇంకొక్కటి, మరల మీరాసులోచనయింట నడుగుపెట్టవలదు.

రంగనా—అయ్యో! సర్వమామె కర్పించితినే, అట్టిదానినే విడువవలయునా?

సుశీల—మీరామెను విడువకున్నను, తాను వెలయాలగుటచేతను మీరు నిర్ధనులగుటచేత నయ్యదియే మిమ్ము విడచును.

రంగనా—నాయెడ నంత క్రూరముగా ప్రవర్తింపదు.

సుశీల—ప్రవర్తింపదనియే భావించుడు. అయినను మీరచ్చటికేగవలదు.

రంగనా—అంతయుగాకున్న కొంతమైన నామెచెంతనుండి గైకొనకున్న ప్రస్తుతజీవనోపాధిగడ మెట్లు?

సుశీల—ఆమె మీకు ధనమిచ్చునని తలంతురా! ఏటికిట్టి భ్రాంతి. మృగతృష్ణల జలము లభించునపుడు, ఇసుమున తైలము లభించునపుడు, గోడకుగొట్టిన సున్నమును దీయగల్గునపుడు, వేశ్యకిచ్చిన యర్థము తిరుగవచ్చుననుకొనుడు. ఆమెచెంతకేగకుడు. ధనపుకాసి కాశింపకుడు. భూషణములమ్మి రెండువేలరూపాయలను బ్యాంకిలో వైచితిని. వానినిదెచ్చి యొకై నవపత్రికమారంభింపుడు

రంగనా—నీకు నామీద విశ్వాసముండునా!

సుశీల—ఎంతమాట, ఇంకనాకు విశ్వసనీయులెవ్వరు.

రంగనా—లేచిపోయిన ప్రాణములు తిరుగబడినవి. దాహము వేయుచున్నది. మంచినీటిని తెచ్చిపెట్టుము.

సుశీల—ఉదయముననే మంచినీటిని ద్రావుటెందులకు? భోజనము సిద్ధముగనున్నది. లెండు భుజింతము.

రంగనా—ఈమాత్రపుమాట నిన్ననని వారే లేరుగదా!

సుశీల—రాత్రిభోజనమే చేయలేదా!

రంగనా—లేదు.

సుశీల—లెండు లెండు. మందమతినై యూరకకబుర్లతో కాలయాపన కొనర్చితిని.

(ఇద్దరు నిష్క్రమింప తెరవ్రాలును.)

పంచమాంకము సమాప్తము





షష్ఠాంకము

సులోచనా మందిరము

[సుందరయు సులోచనయు సంభాషించుచుండగా తెర లేచును]

సులో—ఏదో మాగమ్మత్తుగా మాటలాడెదవు రవ్వంత మొదలు నెక్కడున్న తెలిసికొనుటకు.

సుంద—రంగనాథరావు జమీందారుగారి—

సులో—ఇంకను జమీనెక్కడిది, జమీయు తమకు చచ్చి పోయినది.

సుంద—ఒక్కటి మాత్రమే.

సులో—అనగా ఇంకా రెండు జమీలున్నవా ?

సుంద—అట్లే తలంచవలయును.

సులో—స్పష్టముగా చెప్పుము

సుంద—రంగనాథరావుగారి మామగారు చనిపోయిరట.

సులో—అయిన యెడల?

సుంద—ఆయనకు నూటికిరువది వేల రూపాయలుగల స్థిరాస్తిని కొంత చరమును జెందునట్లు వీలువ్రాసెనట.

సులో—అబ్బా! అంతయాస్తి యొసంగియుండెనా ?

రంగ—నీతో కల్లలాడుదువా ? శర్మగారు ఆస్తిని వశపరచుకొనుటకై పోయియుండెను. ఇంకనైన నమ్ముదువా.

సులో—అటులైనమరల నొక్కనాటకమాడి యుద్ధానినిగూడలాగ వలయును మొన్ననాతని నొక్కమా రిచ్చుటకు దోడ్పాటని నిచ్చెనా ?

సుర—నా డాహా పాయులను నీకిచ్చుటమానితినని నాపైకోపమునే గాబోలును కనబడినను మాటలాడకుండెను.

సులో—[illegible] పోనిమ్ము నేనే యాతని నిల్లునకొనివచ్చెదను. పిమ్మట [illegible] గలసి [illegible] తిమి.

సుర—[illegible] గారు బైటకెక్కడకో పోయి[illegible]. నను ప్రక్కగదిలో నుంచుము. నీ వాతని [illegible] వచ్చు[illegible] [illegible] నిల్లునకొని తెమ్ము

(నిష్క్రమించును)

సులో (వ[illegible] [illegible] వచ్చిన [illegible] [illegible] రాజ[illegible]) [illegible] [illegible] [illegible] నమునకు పాత్రులము [illegible] గ్రహము వచ్చిన [illegible] [illegible] దయచేయుడు. మీతో కొంచెము మాటలాడవలయును.

రంగనా—(తనలో) ఈమెకు నాపై నేయనురాగమున్నదో తెలిసికొనుటకు [illegible] లభించినది. [illegible] [illegible] యుండకు. పోయి [illegible] తో మాటలాడినందువలన గలుగు[illegible]మేమి యున్నది (ప్రకాశము) [illegible] నాతో మాటలాడవలసిన విషయములున్నవా ?

సులో—చిత్తము దయచేయుడు.

(ఇద్దరును లోనికేగుదురు.)

(రంగనాథరావుగారు కుర్చీపై గూర్చుండును. అతనిచెంత సులోచన నిలువబడి, గ్లాసులోమద్యమునుబోసి యాతనికందిచ్చును.)

రంగనా—వలదు. ఈపిశాచమును సేవించుట మానుచుంటిని.

సులో—మానుచుంటిరేగాని పూర్తిగా మానియుండలేదుగదా! ఈ గ్లాసునుమాత్రమే స్వీకరింపుడు.

రంగనా—మాటలాడవలసినవిషయమేమి ?

సులో—తమకు మాపైనంతటియాగ్రహమునకు మేమొనర్చిన దోస మేమి. ఈవైపునకే వచ్చుట మానివైచితిరే.

రంగనా—నీవుమాట్లాడునదెవ్వరితోడనో తెలియునా ! ఇప్పుడీరంగ నాథుడు బికారి. ఇట్టివానితో—

సులో—కలిమిలేములు శాశ్వతములా! మీరెప్పటికి మాకాప్తులయితే, తమరన్యథా భావింపవలదు.

రంగనా—(తనలో) ఇదేమియిట్లు మాటలాడుచున్నది !

సులో—సుందరరంగ తులుగారికైన గూడ మీయాగ్రహముగల్గినదట. ఏమపరాధముగనని ఆయన వూరక గోలపెట్టుచున్నాడు.

[ప్రవేశము-సుందరము.]

సుంద—(రంగనాథరావుపాదములపైబడి)అనుగ్రహించుటునుపటుకును తమపాదములను విడువను.

రంగనా—లెమ్ము. నీపైనా కెంతమాత్రమును కోపములేదు. అటు కూర్చుండుము.

సులో—(రెండు గ్లాసులలో మద్యమునుపోసి యిరువురకును యిచ్చి) హేపీ యూనియన్ "Happy union" సందర్భమున స్నేహ ము చిరస్థాయియగుటకు ఇరువురును స్వీకరింపవలయును

రంగనా—(పుచ్చుకొని కొంచెముత్రాగి గ్లాసును మరల నిచ్చివైచును)

సులో—ఏమండీ ! మీమామగారు స్వర్గస్థులైరటకాదా ?

రంగనా—అవును. పెద్దవారు.

సుంద—కుమార్తెకు కొంతయాస్తియిచ్చిరట?

రంగనా—కొంతయాస్తియే గాదు. యావదాస్తియు నామెకే రాయిసంగిరి.

సులో—కొంచెమైనను చెప్పితిరికారే!

రంగనా—ఏమంతగొప్పవిశేషమని చెప్పవలయును.

సుంద—అంతయు కుమార్తె పేరనే వ్రాసిరా లేక మీకు—

రంగనా—నాకా! నాకెందుల—

సులో—అయ్యో! బంగారువంటి జమీ పాడైనదిగదా నామాటవిని, సగమైనను మీరువ్రాయించుకొనుడు. అప్పుడు నాకు మనస్సంతుష్టిగలుగును.

రంగనా—అట్లేలవ్రాయించుకొనవలయును. స్త్రీధనము స్వీకరించుటెందులకు.

సులో—ఎందులకనుచుంటిరేమి. ఇంతమాత్రము తెలియనివారు గనుకనే ఇట్లైనది. లేకున్న బంగారువంటి జమీ పాడగునా!

రంగనా—అయిన నీయభిప్రాయమేమి?

సులో—ఉన్నదికూడ శర్మగారు హరింపకుండ నిలుపుకొనుడు.

రంగనా—ఏమీ శర్మ అవిశ్వసనీయుడా! ఛీ! ఇట్టి వ్యర్థపుమాటల కాలయాపనచేయుటకా పిలచితివి. చాలింపుము స్త్రీధనము యెంతయైనను నేను భోగ్యముగలుగ జేసికొనలేను.

సుంద—రంగనాథరావుగారూ! నామాటవినుడు తొల్లినమస్తభోగములననుభవించిన మీరు, నేడు నిరుపేదలైయుండుట జూడజాలము. అందుచే తమకింతగా చెప్పుచుంటిమి.

రంగనా—నానిశ్చయము మీవరకే జెప్పితినిగాదా!

సులో—ఆయాస్తి యెవరిపాలగుటకంగీకరించెదరా?

రంగనా—(చివాలున లేచి) ఇక్కడనున్న ద్రాక్షాస్రావము మానువట్లు లేదు.

(నిష్క్రమించును.)

సులో—ఇంకేముపాయము.

సుంద—ఒక్కటే యుపాయమున్నది.

సులో—ఏమది.

సుంద—ఆమెతరువాత యీస్త్రీ యీతనికేగదా లభించును.

సులో—సాధకబాధకము లాలోచింపవలయునుగదా!

సుంద—తగిన ట్లిరుల బన్నియుంచితిని, రమ్ము. ఒకగ్లాసెడిమ్ము.

సులో—(అందించుచుండ సుందరము త్రాగుచుండును)

నిర్గమింతురు.

ద్వితీయ రంగము.

సుశీలమందిరము

[ఒకశయనతలము. సుశీల కూర్చుండియుండగా తెరతీయును]

సుశీల—

సీ. కన్నీరు విడుతునా । కాంతుఁ డైశ్వర్య
మంతయు గంగపా । లయ్యెననుచు
చింతింతునా నాదు । జీవితేశ్వరుఁ డిట్లు
లవమాన మొందగా । నయ్యెననుచు
దుఃఖింతునా యొక । దాపుఁ గయిత్తైన
తలదాచుకొన లేక । తిరలెననుచు
విలపింతునా నన్ను । విడనాడి జనకుండు
పరలోకమును జేర । నరిగెననుచు

గీ. భక్తవరదుని కారుణ్య వశముచేత
మధురరసమును పైకొని పాఱబడక
జనకుఁడొసగిన యాస్తిని ననుభవింప
బ్రతికియుంటకు సంతోష పడుదునొకొ.

ఆహా! కవి, పండిత, విద్యాబుధుల మెప్పించిన జనకుని యువపానకా లమున నంత లేకుంటిగదా! అతఁడె తన వాత్సల్యము గలవాఁడు. తన్ను తిరస్కరించి భక్తగ్రాహానుసరగిన నాపై క్రోధమునఁబడక యావదాస్తియు నాకొసఁగఁ గయుంచెను. సంసారాంబుధి మధ్యంబున జిక్కి కొని దారిగానరాని పాపి మునుమున్నెరుకు భగవంతుఁడీవిధముగ నొక నూతన క్రమమొసఁగియున్నాఁడు. ఇప్పుడింక తన మనసాకింత మర లించుకొన్న మొదలు నేదను చింతించు వినయములను హాయిగ గడు పుకొనవచ్చును కాని యీ దినము నను విడిగినన్ను కనబడదు. నేడిదే చంద్రోదయమైనంతటను కానవచ్చెను. ఇక నేను సుఖిరాఖుండను కేమి! నేను మరల నాసులో చంగ్వనాయనకే పోయెదను గదా. నే డెప్పటికైనగృ హమున నిరువెంచెదనో కదా! ఎ తలుపు వెప్పకొని యుందును కిం విస్ఫురమైనకము క్రమ్ముకొని వచ్చుచున్నది. వచ్చి పిలచిన త్వరితముగా వినబడుటకై గదితలుపు తీసియుంచెదను. (అని యట్లు చేసి దీపము నొకిం చుక తగ్గించి పరుండును.)

[ప్రవేశము — రంగన్న.]

రంగ — రంగన్న దొంగతనం సెయ్యడానికి భీమ కాకపోటంచేత కాని లేకపోతేనా! యీయిలో దూరడాని కింతాలిస్సం కావలా! యిదో యీతలుపు తీసియున్నది. యెల్లి ఆకాత్త పని చేసితినా నాగ్గొందులు చేతులడతాయి. (ముందునకు నడచి) వచ్చిందోవ నెల్లడాని కాలిస్సం అవుక్రి! ఇదుగో యీ యీ తలుపు తీసియుంచేత్తే గప్పున పాడిచీసి గంతెయ్యొచ్చు.

(వెనుదిరిగి వీధితలుపు తీసి సుశీలను పరికించి) చక్కని పండులాంటి పిల్ల. యీ పిల్లని సంపెయ్యాలని అనంతులు మా రాజుకి బుద్దెందుకు పుట్టిందో గందా! చంపేసం అంటేనే కాళ్లు గడగడా వణుక్కుపోతున్నాయి. యింక చంపడమెలాగా—నా కెందికేంటి దీన్ని సంపేడం (వెనుకకు తగ్గి) అ అ ఎల్లిపోడమే-అమారాజు కాడకెళ్ళి మళ్ళీ యేటి చెప్పను. అడిగినప్పుడల్లా తాగినంతా యిస్తూ రంగా యీపని సెయ్యరా నాలుగొందలిత్తానంటే ఒప్పుకోని చెయ్యకుండా యెల్తే బాగుంటదా! చంపడమే చెయ్యాలి, ఈబుఱ్ఱ బిగించేసి బాకుచ్చుకు పొడిచేత్తాను. (కూర్చుండి త్రాగును. పెనుస్న బట్టపడిపోవును. బట్టనుచూచి) పోమెదవా! యెగిపో మాబరువుగున్నావు. నిన్ను మోత్తాననుకున్నావేం (లేచి దగ్గరకు వెళ్ళి) ఇంతందగుంటేచంపేడమే! సూత్తా సంపేడం మాకట్టంగుంది. ఇమగో యిక్కడనుంచుని పొడుస్తా! మాటాడకుండా సస్తాది. ఇంకే దీపమొందుకేంటి (దీపమునార్పి) దెబ్బతో అయిపోవాలి. (పొడుచును)

సుశీల—అమ్మో! దొంగలు! చచ్చితిని (క్రిందకు పడును.)

రంగ—(తనలో) అయిపోనాది. దూకేద్దాం (పారిపోవును)

(నలుగు రైదుగురు లాంతర్లతో ప్రవేశించి సుశీలను చూచి యామెను మంచముపై పరుండబెట్టుటకు ప్రయత్నించుచుండగా తెర వ్రాలును.)

తృతీయరంగము.

కోర్టు.

[జడ్జిగారు ప్లీడర్లు గుమాస్తాలుమున్నగువారును, విశ్వనాథశర్మ, రంగనాథరావు ముద్దాయిగ సుందరము మున్నగువా రుండగా తెర లేచును]

జడ్జీ—(ముద్దాయి వైపునకు తిరిగి) రంగనాథరావుగారూ! మీకీసమయమున నేమని చెప్పెదరు. సులోచనను పొడుచుట, భార్యను వధింప యత్నించుట, సులోచనవస్తువు లపహరించుట వీనికి మీరు సమాధానము చెప్పవలసియున్నది.

రంగనా—కేవలము నేను నిర్దోషిని.

ప్రా. ప్లీడరు—అసంభవము సిక్యూషను సులోచనతో నితనికి మూడేండ్లనుండి సంబంధము అదికొన్నిదినములక్రిందట చెడిపోయినది. అప్పటినుండియు వెళ్ళనివాఁడు ఆదినమున వెళ్ళుటకు కారణము దురభిప్రాయ ముండియుండుటయే ఇంతేకాక యీతనికి సులోచనకును వాక్కలహము జరిగినట్లుగా సుందరంపంతులుగారి సాక్ష్యంవల్ల ఋజువు అగుచున్నది. ఆరాత్రి యీతఁడింటికి పోయివుండ లేదు. అట్లు ముద్దాయియే చెప్పియున్నాఁడు. సులోచనను నాఁడు వధించు తలంపుతోనే యింటికి పోయియుండ లేదు వస్తువులవిషయము, ఈతడిప్పుడు జరీ పోగొట్టుకొని బీదవాఁడై యుండుటవలన ద్రవ్యాపేక్షతో నగలకొరకై యామెను వధించియుండును.

ముద్దాయితరపు ప్లీడరు—ఆకడపటివాక్యమును నోటుచేయుడు. నగలన్నియు కాని కొన్నిగాని తుదకొక్కటిగాని అతని చెంతగాని గృహమున కాని దొరుకలేదు. ఈవిషయమును కూడ కోర్టువారు పైవాక్యమునకు ఏడ్ (Add) చేయవలెను.

[illegible] ప్లీ.—[illegible] పోటు చెయ్యండి. అలాంటిది లక్షణమైనా [illegible] యుం లేదు. కావలసినంతది చిక్కుతుంది.(Eye witness) ఇంక భార్యను వధింపయత్నించు విషయంలో నిజమున్నట్టుంగా కనబడుతూనేవుంది. తన యావదాస్తి పరాధీనమైపోయినది. భార్యకన్నతో తండ్రిగారిలూకు యావదాస్తియు వచ్చినది తనకుగల యిలవాట్లు విడువరాని వగుటచేతను నానాటికీ భార్యను డబ్బుకై పీడించవలసి వచ్చుననియు యామెను లేకుండజేసినచో ఆస్తి తనకే చెందుననియు తలచి భార్యను వధించుటకే యత్నించెను. అపాయంచుటలో కొంచెము తప్పిపోయినప్పటికి కత్తిపోటు గుండెకు తగులుటకు మారు భుజమునకే తగిలిన గాయము తెలిపినది.

ముద్దా. ప్లీడ—అందులో అవగింజంతయైన ప్రాయం (P) లేదు. మీరు చెప్పేచి చినట్లల్లా జరిగిందని అనుకోవలసిందేనా?(T re is no evilenc in waht you say) దేర్ ఈజ్ నో ఎవిడెన్సు ఇన్ వాట్ యు సే. వచ్చే ఆస్తి తన చేతులో పడ్డదేమి? ఆమె చేతనున్నదే! అని సంతోషము చెందుటకుగాక భార్యను చంపడానికి తగిన ప్రయత్నం చెయ్యడము అన్నేచురల్ (u natural) ఇంకొక విషయము. ఇతని భార్య సద్గుణవతి. ఈతండు ఆస్తి అంతయూ పోయినతరువాత నాకాను కలిసికొనినదినమున నే యీతనికి రెండు వేలరూపాయలు యిచ్చియుండెను అదే ఆమె యొక్క మంచిని వెల్లడించుచున్నది. అట్టి యిల్లాలిని ఆస్తికొరకై వధించియుండడు.

విశ్వనాథశర్మ—(తనలో) కటకటా! చిచ్చులుపిడుగువలె నీకేసాకటి దాపరించినది. భయవిహ్వలయై సుశీల దుఃసంతాపమునకు మేర లేకున్నది.

సుంద—(లోపల) సులోచనను పొడిచినవాఁడెవ్వఁడో [illegible]
యుడు. సుశీల మరణించలేదు. కార్యమంతయు ధ్వంసమైనది.

జడ్జి—రంగనాథరావుగారూ! మీరు మీనిర్దోషత వెల్లడించుకొనవ లసియున్నది నాటిరాత్రి మీ రెచ్చటనుండిరి. యింటికేలపో లేదు?

రంగ అయ్యా! సాయంకాల మూరుగంటలకు సులోచన గృహము నకేగితిని అచ్చట నామె నాచే బలవంతముగ మద్యము త్రాగించినది [illegible] దినములకు పైగా మధువెఱుగకుం [illegible] 9 గంటలకు [illegible] యగుగుసై [illegible] ఇంటికి వచ్చి [illegible]

[ప్రవేశము పోలీసుజవాను]

పోలీసుజవాను—అయ్యా! ఇనస్పెక్టరుగారు తమకీకవరొసంగి రమ్మని [illegible]

(అందించును)

జడ్జి—(పుస్తకముని విప్పి [illegible] చదువుకొనును)

పో॥ సీ—మీరెక్కడ పడుంటిరో అక్కడ పరుండినట్లు తగినసాక్ష్య యును మీరు చూపవలయును.

ము॥ సీ—ఒడలి స్మృతిలేక పడియున్నవాఁడు సాక్ష్యము తేగలడా!

జడ్జి - ఇంక మీవాదముల ముగింపుఁడు 1 టవ సాక్షి సుందరంకరం తులు—

సుందరము—(బోనెక్కును.)

జడ్జి—సుందరం! ఆ కేసు విషయమున నీ వేమెఱుంగుదువు. రంగనా ధరావుగారు సులోచనతో కలహించినట్లు నీ కెట్లు దెలియ వచ్చినది?

సుంద—రంగనాధరావు సులోచన యింటికి వచ్చుట మానెను. ఇంతియెగాక నాతోగూడ మాటలాడుట మానెను. నాతో మాటలాడుట మానియుండెనను సంగతి నెఱుంగక సులోచన వారేలవచ్చుట లేదో కనుగొనుటకై నాకు వర్తమాన మంపినది. అందులకై నేనామె యింటి కేగియుంటిని.

జడ్జి—వారిరువురకును కలహ మెందులకు గలిగెను?

సుంద—అతఁడు తనధనమంతయు నమ్మకు పోయినట్లు దెల్పి సులోచనను దనకేమైన సహాయము చేయవలసినదని యడిగెను ఆమె లేదనెను. ఆకారణమున కలహము పెరిగినది.

జడ్జి—వారిరువురును కలహించుచుండ నీవేల యూరకొనియుంటివి?

సుంద—నేను వారింప యత్నించితిని కాని ప్రయోజనము లేకపో యెను. కడపటి కాతఁడు సులోచనను బెదరించుచు వెడలి పోయియుండెను.

జడ్జి—అనంతర మేమిజరిగెను. నీవచ్చటనే యుంటివా ?

సుంద—నేను సులోచనను మందలించి వెడలిపోయితిని.

జడ్జి—సులోచన మెడలిపెగల నగ లపహరింపబడినవనియు నామె పొడువబడినదనియు నీకెట్లు తెలియవచ్చెను?

సుంద—ఉదయముననే తెలియవచ్చినది.

జడ్జి—ఆమెను జూచితివా ?

సుంద—లేదు.

జడ్జి—ఏల నామెను చూడనైతివి. ఆమెను చూచియుండిన నామె నీతో నేమైన జెప్పియుండునేమో?

సుంద—ఆమెకును నాకును సంబంధము [illegible] చూడబోవలేదు.

జడ్జి—నీ వింత దెఱిగిన యంశము లింతియేనా?

సుంద—అవును.

జడ్జి—పాపము సులోచన మరణించినదట. సుందరంపంతులు! ఆమెయొసంగిన యీమరణ వాఙ్మూలము ననుసరించి నిన్నరెస్టు చేయుచున్నాను. పంతులూ! యింకనైన నిజమొప్పుకొనుము.

సుందరము—ఇందు నేను నిజమొప్పుకొనుటకు నేనేమి చేసితిని.

[ప్రవేశము జవాను.]

జవా—అయ్యా! రంగనికూడ బంధించితిమి. హాజరుపెట్టుటకు అనుజ్ఞయొసంగవలయును.

జడ్జి—తీసికొనిరమ్ము.

[జవాను నిష్క్రమించి రంగనితో ప్రవేశించును.]

జడ్జి—మించిపోవుచున్నది సుందరం ఇప్పుడైనను నిజమొప్పుకొనుము. శిక్షతగ్గును.

సుందరము—ఇందు నేనే పాపమును యెఱుంగను.

జడ్జి—(మరణవాఙ్మూలమును దీసి) ఇది సులోచన యిచ్చిన మరణవాఙ్మూలము. నేనును సుందరంపంతులును కలసి రంగనాధరావుగారికి నూతనముగా సంక్రమించిన మామగారి తాలూకు యాస్తినికూడ మావశము చేసికొనుటకు నిశ్చయించుకొంటిమి. ఈవిషయము రంగనాధరావుగారిని పిలిచి మాటలాడితిమి. కాని లాభము లేకపోయినది. సుశీలను చంపినచో ఆస్తి రంగనాధరావునకు సంక్రమించుననియు నిపుడు రంగనాధరావును జేరదీసి యా ఆస్తిని మరల సంగ్రహించుకొనవచ్చునని తలంచితిమి. సుందరముగా రామెను చంపించుటకు

[illegible]

[illegible] నిగ్రహించుటకును నిర్ణయము. అతడు రంగని [illegible] పంపుటకు బంపెను. రంగని [illegible] వలన వాడు మరణించలేదు. అయినను వాడామె మరణించినదని తెలంచెను. తదుపరి వా[illegible] సుందరము గారికి మాయింటికి వచ్చి నన్ను జూచి నా [illegible] నన్ను [illegible]తో దొక్కలో పొడిచెను. నేను [illegible] [illegible] పోయెను. నేను [illegible] వెల్లడించి [illegible] చేతను, మరణమా[illegible] తెలియజేసితిని. అన్యాయముగ [illegible] ప్రాప్తి యుండదను [illegible]. [illegible] గా[illegible]చిన [illegible] దితిని. [illegible] [illegible] వారుగల [illegible] పూర్వ[illegible] నిచ్చుచుంటిని [illegible]

జడ్జి—(రంగనితో) [illegible]?

రంగడు—అంతా నిజమేనండి. [illegible] రండి [illegible], [illegible] [illegible]; [illegible], [illegible] పొడిచేసినండి.

జడ్జి—రంగని, సుందరమును కమీటు చేయదగినది ఒకటవముద్దా యీ రంగనాధరావుగారు నిర్దోషి యగుటచే విడుదలచేయ బడిరి. (అని ముగించి కుర్చీపైనుండి లేచును)

తెరవాలును.

[శర్మ రంగనాథరావును జేరదీసికొనును.]

రంగ—రమయనుగ్రహావిశేషమున బయటబడితిని.

శర్మ—పరాత్పరునియనుగ్రహమున ననుసు. నీవునిర్దోషివని యేన ఎఱుంగుదును. అయిననేమి లోకముగదా తెలియవలసినది. పరమేశ్వరుని యనుగ్రహమున లోకమునకు నిజస్థితి దెలియబడెను. రమ్ము. సుశీల పరితపించుచున్నను.

రంగ—శర్మగారు! ఇంక నాజీవితశేషమును మద్యపాననిషేధప్రచారమునకు వినియోగింప నిశ్చయించుకొంటి. ననుగ్రహింపవలయును.

శర్మ—అట్లే కానిమ్ము.

రంగ—(కొంచెముగా [illegible]) ఇక్కడినుండియే ప్రారంభింతము.

సీ. [illegible] । [illegible] మధుపాన
మొన[illegible] । దోస్తులార
కడుగోష్ఠముగ చేరి । [illegible]
దూర[illegible]చు సం । సారులార
ఇల్లుగుల్లగ జేయు । [illegible]
[illegible] తాగు యు । వానులార
తిన గుడ్డకొన లేక । దిమ్మరులైకలు
[illegible] లేనట్టి । పెద్దలార
మతిసి చెడగొట్టి మానంబు । మంటగలిపి
పీల్చిపిప్పిగ జేసె గా । విడుచునట్టి
మధురరసపిశాచపుమాపు । మానరయ్య
మంచిచెడ్డగులనింక గ్ర । హించరయ్య.

[illegible]

పరిక్రమించి.

సీ. ఇల్లుగుల్లగఁజేసి । ఒళ్ళుగుల్లగఁజేయు
మధుపానమును వేగ । మానరయ్యా
పరువును పోఁగొట్టి । పలుబాధలిడునట్టి
కల్లును విడువగా । గడగుఁడయ్యా
ఎంతవారలకైన । నింతలో మతిద్రిప్పు
మధురసంబును మీరు । మరువరయ్యా
ఇట్టిదౌ సుగలైన । నిద్ర కల్గించెడి
పానంబు మొదలంట । వదలరయ్యా
ఎట్టిసుఖముల నేనియు । నీయఁజేని
కల్లుదాగుటమాని సు । ఖంబు నొంది
యాయురారోగ్యభోగభా । గ్యములతోడ
భరతమాతను సేవించి । వరలుఁడయ్యా.

ఈపద్యమును చదువుచు (నిష్క్రమించును)

తెరవ్రాలును.

సంపూర్ణము.



ఈ నాటకమునందువచ్చు సాంగ్సు

1 అనుబంధము.

10 పేజి, 9 పంక్తి.

రంగడు—

రమ్మచుక్కా మాయమ్మా నువ్వ చల్లగుండుమా.
రోజూరోజూ నీకు మేము మ్రొక్కుతుంటామమ్మా.
తల్లినినుదలచుకుంటె తలపునిలువదింకమాక
కైపుజేసిమమ్మొపుకు, గాపాడుచుండుమమ్మ.

---

2 అనుబంధము.

13 పేజి, 13 పంక్తి.

రంగడు—

ఉండలేనుండలే నుండలే నీయూర
కల్లునీళ్ళకైనాను కానిదొరకుచుండలే॥ దుం॥
రోజల్లకష్టపడిన, రమ్మచుక్క దొరుకదామె
కడుపునిండబోనట్టి, కష్టమేలనింకనాకు॥ నుం॥
రంగమెల్లిపోతేను, రమ్ముగుంటదింకనాకు
కల్లునీళ్ళకింకలోటు, కలుగబోవదెప్పుడునాకు॥ నుం॥

---

3 అనుబంధము.

26 పేజీ, 24 పంక్తి.

సులోచన—

ఆహా! నా భాగ్యము!
అందరాని ఫలము నేడు
అనుకొనని యట్లు నాకు
ప్రాప్తమయ్యె నింక నాకు
ఏలోటును కలుగబోదు॥ ఆహా॥
కలిమిగలిగి సత్కీర్తిను
ఈడు జోడైనవాడు
చెలిమి సేయదగినవాడు
చెలువుడుగా దొరకుచుండె! ఆహా॥

---

4 అనుబంధము.

28 పేజీ, 4 పంక్తి.

సాహేబు—

నిన్న మాపిటియేళ్ల
నాచీమె నిన్ను చూచి
గుండెనిల్వలేక తోడాతోడా వస్తి
నిన్ను ఇడిసిపెట్టి ప్రాణం నిల్వదింట
మాకు కుసీసెయ్యవాలె॥

---

5 అనుబంధము.

40 పేజి, 8 పంక్తి.

స్త్రీ—

తగునా, ఇదియన ఘా
ధనమునకై విటునిచేరు తరుణిచేరగా। దగు।
రోగాలదుల పొంద రోత
యనెదు పల్కులాలించియు
విడువలేక, హేయమనక, ప్రేమింపగ। ద।
ధనముగల్గు నంతవఱకె
దాసురాల ననుచుబల్కి
కల్లప్రేమ జూపించెదు గ
ణికలతో గూడ। దగునా।

---

6 అనుబంధము.

48 పేజి, 15 పంక్తి.

సుశీల—

ఏవిధి ననుగనునో
పిలువకుండ వచ్చితినని విభు। డేవిధి।
జనకుడు వద్దనిన వినక
సాహసమున జనుదెంచిన। నన్నేవిధి।
తప్పుచేసి యుంటినను
తనపదముల్ వ్రాలి వేడ విభు। డే।

7 అనుబంధము.

47 పేజీ, 20 పంక్తి.

ఏమిసేతు దైవమా, నేనేమిసైతు దైవమా
స్మృతిదెలియక విభుడిటులవడిమో॥ నేమి॥
పసితనమునుండి యెంతో
మురిపెముతో బెంపబడిన వారిటుపడ। నేమి॥
తోడు లేక నొంటిజిక్కి
దుఃఖమొంద వలసెనేమొ॥ ఏమి॥

---

8 అనుబంధము.

57 పేజీ, 22 పంక్తి.

సుశీల—

వగవవలదు జనకా !
నాకు గలిగినట్టిగతికై॥ వగవ॥
ఎప్పటికేరీతి, నేమి
ప్రాప్తమగునో తెలియనగున
కాలవశముచేత
కలిగినట్టి నాదుగతికి॥ వగవ॥
తొలిబాముల జేసిన
పాపమేమొ యీగతి మముబాయకుండ
పట్టి యాడ్చుచుండ
మీరలేమిసేయగలుగువారలింక॥ జనకా॥

9 అనుబంధము.

60 పేజీ, 5 పంక్తి.

సుశీల—

కనికరింపరా ! నాథా ! కనికరింపరా
జలదంబులరాక గోరుకొనెడి
చాతకంబుపగిదినుంటి నింకనైన॥ కనిక॥
మిముజూచుటె పదివేలని
భావంబున మురియుచుంటి నింక నన్ను॥ కనిక॥

---

10 అనుబంధము.

పేజీ, పంక్తి.

సుశీల—

జ-న-కా-న-ను-వి-డ-చి-యే గితివా
అనదను జేసినను యెటులరిగితివో॥ జనకా॥
మరువగ రాని విచారమున ద్రోసి
కటకట విడచి యేగితినేగితివో॥ జనకా॥

11 అనుబంధము.

పేజి, పంక్తి.

సుశీల—

ఏమిసేతు దైవమా ! నే॥ నే॥
పండువంటి సంసారము నిట్లు
భంగపరచి విడచిపెట్టి నట్టి
వారకాంత యెడల గల్గుప్రేమ
విడువ జాలడయ్యె విభుఁడు నే॥ నే॥
ఆకులటను జేర బోవ
వలదని బోధించుచున్న
నామాటలు సుంతైనను
మదిదలపోయడు విభుఁడు నే॥ దే॥
ఒంటి నుందుననుమాటమె
స్వాంతమందు దలప బోక
మాయదారి వేశ్యయింట
మసలుచుండె నేమొవిభుడు॥ యేమి॥

నవలలు—పరిశోధక నవలలు

[illegible]	రు. 0-12	[illegible]	1-0
[illegible]	0-12	టోపీదాసు కామిక్	0-6
చదువుకొన్న భార్య (Educated wife)	0-12	కలువలరాణి	0-12
శశికుమారి	0-12	దొంగలనాయకుడు	0-12
అయిదులక్షలరూపాయిలు	0-12	అర్ధరాత్రిప్రవింత 8 హాస్యాలు	0-12
అల్లూరి సీతారామరాజచరిత్ర	0-6	లోకాభిరామాయణం కామిక్	0-6
రమాసుందరి	1-0	పరిశోధన	0-12
		మోహపిశాచము	0-12

కథలు—చరిత్రలు.

శ్రీనాథకవి చరిత్ర	0-12	అరేబియనైట్సు కథలు 80 పే	1-0
భోజకాళిదాసు కథలు	0-12	మహాపతివ్రతల కథలు	1-0
భట్టివిక్రమార్కుల కథలు	1-4	శ్రీకృష్ణబోధామృతం	0-12
గులేబకావళి కథలు	0-12	శుకసప్తతికథలు	0-12
తెనాలిరామకృష్ణకవి చరిత్ర	0-12	మదనకామరాజు కథలు	0-8

శృంగారగ్రంథములు.

పడకటింటిముచ్చట్లు	0-12	మన్మథసామ్రాజ్యం అను కళాశాస్త్రరహస్యములు	0-12
సతీపురుషరహస్యములు	1-0	అంతఃపురరహస్యాలు	0-12
శృంగారపద్యములు			
లౌలెటర్సుకు ఉపయోగము	0-4	మోహలేఖలు అను లౌలెటర్సు	0-12

టీకాశతకములు.

బాలరామాయణం	టీక.	0-2	సుమతీశతకం	టీక.	0-2
భాస్కరశతకము	,,	0-4	నరసింహశతకం	,,	0-4
కుమారీశతకం	,,	0-2	కృష్ణశతకం	,,	0-2
వేమనశతకం	,,	0-8	దాశరథీశతకం	,,	0-4
గజేంద్రమోక్షం	,,	0-6	రుక్మిణీకల్యాణము	,,	0-6
కాళహస్తీశ్వరశతకం	,,	0-6	శివానందలహరి	,,	0-8

జ్యోతిషగ్రంథములు.

జ్యోతిషప్రథమబోధిని	రు. 0- 8
జాతకమార్తాండం 1 వ భా.	0- 8
జాతకమార్తాండం 2 వ భా.	1- 8
జాతకమార్తాండం 3 వ భా	2- 8
జ్యోతిషరహస్యం 1 వ భా	1- 8
డిటో 2 వ భా	1- 8
గర్గసంహితం భావఫలాధ్యాయం	0- 4
ఆంధ్రజాతకతత్వం సూత్రములు	
1 వ భాగం	1- 8
డిటో 2 వ భాగం	1 8
హస్తసాముద్రికం	0- 6
ముహూర్తదర్పణము	0- 8
దశాభుక్తిఫలచంద్రిక అను	
బృహత్పారాశరి	1- 0
జ్యోతిషవిద్యాప్రకాశిక	
సంజ్ఞాధ్యాయము	1- 0
2 వ గణితాధ్యాయము	1- 0
3 వ భావఫలాధ్యాయము	1- 0
4 వ భావఫలాధ్యాయం	1- 4
బృహత్పారాశరసంహిత	0- 8
వాస్తుసంగ్రహము	0-12
అష్టవదీపిక	0-10
జ్యోతిషఫలప్రదర్శిని	0-10
శిల్పసంగ్రహము	0- 6

వివిధగ్రంథములు.

దండకరత్నమాల	
(20 దండకములున్నది)	0- 8
అధ్యాత్మరామాయణకీర్తనలు	0- 8
రామదాసు చరిత్ర (కీర్తనలు	0- 8
తేరుకపెండ్లిపాటలు	0- 8
విలువిద్య (బాణవిద్య నేర్చుకొను	
విధము)	0- 4
హిందూస్తాని తెనుగుబోధిని	0- 6
స్త్రీలపాటలు (24 పాటలవైంకు)	0- 8
కుశలవులయుద్ధము	0- 6
దస్తావేజుల మతలబు	0-12
ప్రశ్నోత్తరవేదాంతరత్నమాల	0- 1
సంగీతవిద్యాబోధిని (స్వరములతో	
కృతులు కీర్తనలుగలది)	1- 0
మహిళామనోరంజని పాటలు	0- 5
గారడీవిద్య (యంత్రజాలము	0- 6
హిందీతెనుగుభాషాబోధిని	0- 4
కుశలవుల చరిత్ర	0- 6
గీతబోధిని	0- 1
కైవల్యామృతసారము	0- 6
ఆంధ్రనామసంగ్రహము	0- 6

కొండపల్లి వీరవెంకయ్య, శ్రీసత్యనారాయణ బుక్కుడిపో, రాజమండ్రి.

14585